



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 2, పేజీలు - 08

బుధవారం, ఏప్రిల్ 24, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# టార్గెట్ ఫిక్స్

## - రేసులోకి వస్తున్న కాంగ్రెస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో టఫ్ ఫైట్ తప్పదా అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈసారి డబుల్ డిజిట్ సీట్లపై కన్నేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా 14 సీట్లు టార్గెట్ పెట్టుకుంది. ఇక పదేళ్లు అధికారంలో ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ కూడా ఈ ఎన్నికల్లో సత్తా చాటాలనుకుంటోంది. ఈమేరకు మూడు పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. నామినేషన్ల పర్వం తుది దశకు చేరుకోవడంలో అన్ని పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచుతున్నాయి.

### ప్లాన్ ప్రకారం ప్రసంగం..

పార్లమెంటు ఎన్నికలు రేవంత్‌కు పరీక్షగా మారాయి. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నీ తానై పార్టీని అధికారంలోకి తెచ్చారు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలవాలని టార్గెట్‌గా పెట్టుకుని పనిచేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ వెనకబడిన నియోజకవర్గాల్లో దూకుడు ప్రసంగాలతో పార్టీని ఎన్నికల రేసులోకి తీసుకువస్తున్నారు. తాజాగా నిజామాబాద్, మల్కాజ్‌గిరి నియోజకవర్గ సభల్లో పాల్గొన్న రేవంత్ తన ప్రసంగంతో ప్రత్యర్థులకు చెక్‌పెట్టే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా నిజామాబాద్‌లో జీవన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు వ్యూహాత్మకంగా ప్రసంగించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఒప్పించి కేంద్ర మంత్రిగా చేసే బాధ్యత తనదంటూ హామీ ఇచ్చారు. 2014, 2019లో నిజామాబాద్‌లో పసుపు రైతుల మద్దతుతో ఒకసారి కవిత, మరోసారి ధర్మపురి అర్వింద్ గెలిచారు. కానీ పసుపు బోర్డు విషయంలో ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. దీంతో జీవన్‌రెడ్డిని కేంద్ర వ్యవసాయ మంత్రిని చేస్తానని రేవంత్ ప్రకటించడం ఇప్పుడు అక్కడ చర్చనీయాంశమైంది. ఇప్పటికే పసుపు బోర్డును ప్రకటించినందున.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దానిని ఏర్పాటు చేసి తమ ఖాతాలో వేసుకోవాలని రేవంత్ చూస్తున్నట్లు కనిపిస్తోంది. ఇక మూతబడిన చక్కర కర్మాగారం కూడా సెప్టెంబర్ 17లోగా తెరిపిస్తానని డెడ్‌లైన్ పెట్టి మరీ హామీ ఇచ్చారు. ఈ రెండు హామీలతో నిజామాబాద్‌లో బీజేపీ దూకుడుకు చెక్ పెట్టారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### మల్కాజ్‌గిరిలో..

ఇక మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోనూ రేవంత్ ప్రసంగం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.ప్రచారంలో దూసుకుపోతున్న ఈటలకు రేవంత్ మూకుతాడు వేశారు. కమ్యూనిస్టు అని చెప్పుకునే

6లో ▶

## ఇండియా కూటమికి ఓటేస్తే

# మీ సంపద, ఆస్తులు దోచేస్తారు

## - కాంగ్రెస్‌పై మోడీ విసుర్లు



**లక్నో (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు ప్రధాని నరేంద్ర మోడీ. ఇండియా కూటమి ప్రజల సంపాదన, ఆస్తులపై కన్నేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. మహిళల మంగళసూత్రాలపై వారి దృష్టి పడిందని, ఇండియా కూటమి నేతలు వాటిని దొంగలించేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. ప్రజల ఆస్తులపై సర్వే నిర్వహించి వాటిని అందరికీ పంచేయాలని కాంగ్రెస్ యోచిస్తోందని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘడ్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోడీ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు ఇళ్లు ఉన్న వారి నుంచి ఒక ఇంటిని లాక్కుంటుందని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ రాహుల్ గాంధీ చేసిన సంపద పునర్ పంపిణీ ప్రకటనను ఉద్దేశిస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈసారి మాత్రం ముస్లిం అనే మాటను వాడలేదు. తనేను చివరిసారి అలీగఢ్‌కు వచ్చినప్పుడు సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ బంధుప్రీతి, అవినీతి బుజ్జగింపుల ఫ్యాక్టరీకి తాళం వేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేశాను. మీరు దీన్ని చాలా చక్కగా చేశారు. కాబట్టి యువరాజులు (రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించి) ఇద్దరూ దాని తాళం చెవిని పొందలేరు. మీ ఆశీర్వాదం కోసం ఈరోజు మళ్లీ ఇక్కడికి వచ్చాను అక్కడి ప్రజలతో వ్యాఖ్యానించారు ప్రధాని మోడీ.ఒకప్పుడు హజ్కోటా తక్కువగా ఉండడం వల్ల చాలా గొడవలు జరిగేవి. గత ప్రభుత్వాలు లంచాలు కూడా తీసుకున్నాయి. రాజకీయ ప్రాబల్యం ఉన్న వాళ్లే హజ్కు వెళ్లేందుకు అవకాశం దక్కేది. భారత సోదరసోదరీమణులు అందరూ హజ్‌కు వెళ్లేందుకు కోటాను పెంచాలని నేను సౌదీ అరేబియా యువరాజును అభ్యర్థించాను. అయితే ఆయన హజ్

6లో ▶

## ప్రాజెక్టులపై ముఖ్యమంత్రిగా

# నాది కేవలం వ్యూహామే

## - నాకేమీ ఇంజినీరింగ్ భాష తెలియదు

- కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ కేసీఆర్ దేనని కాంగ్రెస్ నాయకులు చెప్పడం మూర?త్వమేనని వ్యాఖ్య
- సమైక్య పాలనలో ఏ ప్రాజెక్టూ పూర్తి కాలేదని విమర్శ
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలాంటి ధోకా లేదన్న కేసీఆర్
- అసలు రేవంత్ రెడ్డిని లెక్కలోకే తీసుకోనన్న బీఆర్ఎస్ అధినేత
- ఓటుకు నోటు కేసు తప్ప రేవంత్ రెడ్డికి తనపై కక్ష ఏమి ఉంటుందన్న కేసీఆర్
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా
- ప్రభుత్వం కూలిపోతుందంటే రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదన్న కేసీఆర్
- ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని మా వద్దకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వస్తున్నారని వ్యాఖ్య




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలాంటి ధోకా లేదని దానివల్ల భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. క్షుద్ర ఆలోచనలతోనే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మెగా ప్రాజెక్టుల్లో కొన్ని లోపాలు ఉంటాయని అవి సహజమని అన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టుపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బ్యారేజ్ కట్టారని అది ఒక వాన కురిస్తే కొట్టుకుపోయిందని అన్నారు. అలాంటప్పుడు తాము దాన్ని రాద్ధాంతం చేయలేదని అన్నారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చి ఇంటర్వ్యూలో కేసీఆర్

6లో ▶

## మోదీ ఎన్ని మంగళసూత్రాలు

# తెంచారు

## - జగన్ ఈ ఐదేళ్లు గాడిదలు కాశారా?



**బాపట్ల :** కాంగ్రెస్ పై మోదీ పదే పదే విషం చిమ్ముతున్నారని కాంగ్రెస్ అధికారంలో వస్తే మంగళసూత్రాలు తెంచుతుందని అంటున్నారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. మోదీ ఎన్ని మంగళసూత్రాలు తెంచారో అని షర్మిల నిలదీశారు. మోదీ పదే పదే మతాల మధ్య మళ్ళీ చిచ్చు పెడుతున్నారని.. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా ద్వేషం పెంచుతారా? అని ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోద్రా అల్లర్లు సృష్టించి ఎన్ని మంగళ సూత్రాలు తెంచలేదని షర్మిల ఆరోపించారు. ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు కూడా మణిపూర్ ఘటనతో ఎన్నో మంగళ సూత్రాలు మోదీ తెంచారని అన్నారు. బాపట్ల నియోజక వర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్ షర్మిల ప్రసంగించారు. "రాహుల్ గాంధీ ప్రేమను నింపే మాటలు మాట్లాడుతున్నారు. మోదీ మాత్రం మతాలను విడదీసి

6లో ▶

## నేను మాటిస్తే ఎలా ఉంటుందో

# నీ మామకు తెలుసు.. సిద్ధమా?

## - హరీశ్ రావుకు రేవంత్ రెడ్డి ప్రతి సవాల్

- పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తే పార్టీని రద్దు చేసుకుంటావా? అని ప్రతి సవాల్
- రైతుల రుణాలు మేం తీరుస్తాం వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచన
- బొట్టు పెట్టి ఓటు అడగాలని కాంగ్రెస్ కేడర్‌కు పిలుపు
- పాలమూరు విషయంలో పరాయివాడు పరాయివాడేనని కేసీఆర్ నిరూపించాడని విమర్శ
- కేసీఆర్ తాగుబోతు సంసారం అప్పుల సంసారంగా చేస్తే రూ.26వేల కోట్ల కిస్తీలు కట్టానన్న ముఖ్యమంత్రి



**కొడంగల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. అగస్ట్ 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తే నీ పార్టీని (బీఆర్ఎస్) రద్దు చేసుకుంటావా నేను మాటిస్తే ఎలా ఉంటుందో నీకంటే నీ మామకు (కేసీఆర్)కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. మంగళవారం కొడంగల్‌లో కార్యకర్తల

6లో ▶

## పిఠాపురం అభ్యర్థిగా

# పవన్ కళ్యాణ్ నామినేషన్

## - భారీ ర్యాలీగా వెళ్లిన జనసేనాని



**కాకినాడ (ప్రశ్న న్యూస్)** కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నుంచి ఎన్నికల బరిలో నిలిచిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు. కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లిన పవన్ కళ్యాణ్ ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ లీడర్ ఎస్వీఎస్ఎన్ వర్మతో పాటుగా నాగబాబు పవన్ కళ్యాణ్ వెంట ఉన్నారు.

6లో ▶

## హంగామా లేకుండా

# సాగుతున్న బీజేపీ ప్రచారం

## - తెలంగాణపై అగ్రనేతల దృష్టి ఎప్పుడు ?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ ప్రచారం అంత ఉత్సాహంగా సాగడం లేదు. బీజేపీ తెలంగాణ ముఖ్యనేతలు తమతమ నియోజకవర్గాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. వేరే నియోజకవర్గాలపై దృష్టి పెట్టడం లేదు. జాతీయ స్థాయి నేతల షెడ్యూల్‌పై స్పష్ట కనిపించడం లేదు. బహిరంగ సభలు, ముఖ్యనేతలు ఇప్పటివరకైతే ఎవరూ కనిపించలేదు. ఎన్నిలకు ఇంకా మూడు వారాల కన్నా తక్కువ సమయంమే ఉండటంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. వారానికి

6లో ▶

## ఉత్తరాంధ్రలో

# క్లీన్ స్వీప్ ఖాయం

- శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ప్రజాగళం సభ
- పాతపట్నం కొత్త చరిత్రను సృష్టించనుందన్న చంద్రబాబు
- మే 13 మన జీవితాలను మార్చుకునే రోజు అని వెల్లడి
- పవన్ మంచి వ్యక్తి అని కితాబు
- రాష్ట్రం కోసం నిర్ణయాలు తీసుకున్నాడని వ్యాఖ్యలు



**శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)** శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, గతంలో చాలాసార్లు ఈ

6లో ▶

## కేజ్రీవాల్, కవిత కస్టడీపై

# కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్టు తర్వాత తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో పాటు బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత కస్టడీ విషయంంలో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వీరిద్దరూ బెయిల్ కు దరఖాస్తు చేసుకుంటున్నా ఊరట లభించడం లేదు. ఇలాంటి తరుణంలో వీరిద్దరినీ మరోసారి 14 రోజుల పాటు రిమాండ్ కు పంపుతూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ కోర్టు గతంలో విధించిన రిమాండ్ ముగియడంతో వీరిద్దరినీ మంగళవారం తిరిగి

6లో ▶

# మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం

## - వైసీపీ సోషల్ మీడియా

## సమావేశంలో సీఎం జగన్

- విశాఖ ఆనందపురంలో వైసీపీ సోషల్ మీడియా సమావేశం
- సోషల్ మీడియా కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానన్న జగన్
- పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపు




**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర

6లో ▶

## 'భారత్ పే' అనే తొలి ఆల్ ఇన్ వన్ పేమెంట్ ప్రొడక్ట్‌ను ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :** ఫిన్ టెక్ కంపెనీ 'భారత్ పే' అనే తొలి ఆల్ ఇన్ వన్ పేమెంట్ ప్రొడక్ట్ ను ఆవిష్కరించింది. అందులో పాయింట్ ఆఫ్ సేల్(పిఓఎస్), క్యూఆర్, స్పీకర్ వంటివన్నీ సింగిల్ డివైస్ లో ఇన్ కార్పొరేట్ చేశారు. తొలి దశలో ఈ ప్రొడక్ట్ ను 100 నగరాలలో ఆవిష్కరించారు. మరో ఆరు నెలల్లో 450 నగరాలకు దీనిని విస్తరించనున్నారు. 'అనేక ఫంక్షనాలిటీలను కలగలపడం వల్ల ఇదో కాస్ట్ ఎఫెక్టివ్ డివైస్ గా మారింది, చిన్న, మధ్య బిజినెస్ లకు అనుగుణంగా సమగ్ర పరిష్కారాన్ని అందిస్తున్నాం' అని భారత్ పే సిఈవో నళిన్ నేగి ఓ ప్రకటనలో తెలిపారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి

**– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**

**చాగలమర్రి :** వ్యవసాయ శాఖ మండల అధికారితో పాటు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు మేలుకువలు ఇవ్వాలని నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు ఆదేశించారు. సోమవారం ఆయన మద్దూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.ఎండలు అధికంగా ఉన్న కారణంగా భూములు లోదుక్కులు చేసుకోవాలన్నారు. కోషస్థ దశలో ఉన్న పురుగుల ఆనవాళ్లు లోతుకు వలన నశించిపోతాయన్నారు. ఇలా చేయడం వలన రావు కాలంలో చీడపురుగులు పంటలపై ఆశించకుండా ఉండటానికి ఇదొక మంచి మార్గమని ఆయన సూచించారు. రైతులకు ఇలాంటి సలహాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. భూసార పరీక్షలు చేయించదల్చుకున్న రైతులు సమీప కృషి విజ్ఞాన కేంద్రాలలో గాని జిల్లా భూసార పరీక్ష కేంద్రాల్లో గాని చేయించుకోవాలన్నారు. రాబోవు ఖరీఫ్ పంట కాలానికి అందుబాటులో ఎరువులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈయన వెంట వ్యవసాయ శాఖ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి నామినేషన్ వేసిన డాక్టర్ సుధా

**బద్వేలు** బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థురాలుగా "యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ" తరఫున నామినేషన్ పత్రాలను రెండవ సెట్ బద్వేలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణాకు మంగళవారం దాసరి డాక్టర్ సుధ సమర్పించారు ఆమె వెంట కూడా చైర్మన్ గురు మోహన్ బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి బద్వేలు వైకాపా యువనేత ఆదిత్య రెడ్డి వైకాపా నాయకుడు సుందర్ రామిరెడ్డి ఉన్నారు

## ఆత్మకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో ప్రచారం చేస్తున్న... మేకపాటి మణి మంజరి

**ఆత్మకూరు** : నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో స్థానిక కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతూ విక్రం రెడ్డి తల్లి మేకపాటి మణి మంజరి ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేనె లాంటి మాయ మాటలు విని వాళ్ళ రాజకీయ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ విజయానికి ప్రజలే నిలువెత్తు సాక్షమని తెలియజేశారు. పై కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ కోడూరు శ్రావణ్ కుమార్, సచివాలయ జె.సి.ఎస్. కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖానిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిల్లూరు మంజూష, 14వ వార్డు కౌన్సిలర్ పడమేకల పెంచలయ్య కొండా స్వరూపా రాణి, మహబూబ్ బాషా, నౌషాద్ బేగం, నోటి విజయ జ్యోతి, రాజశేఖర్, తుమ్మల త్రివేణి, శివ కోటారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, మాజీ ఒ.ఎ చైర్మన్ ఇందూరు వెంకట రమణారెడ్డి, యువ నాయకులు నోటి వినయ్ కుమార్, బొమ్మిరెడ్డి తారక్ నాథ్ రెడ్డి,
వైసిపి నాయకులు బత్తల మాలకొండయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, కప్పల పెంచలయ్య, తాటిబోయిన సురేష్, చిల్లూరు శ్రీను, సర్దార్, రహీమ్, పునూరు రమేష్ రెడ్డి, బ్రాహ్మారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ఖాజావలీ, నజీర్, తొడేటి మణి, రిజ్వాన్, కొండా చిన్న వెంకటేశ్వర్లు, కలామ్, సాధక్, అల్తాఫ్, సాధిక్, అబ్దుల్లా, అహ్మద్, ఖాదర్ భాయ్, మీరా మొహిద్దిన్, కేతా రవి, బాబు, మల్లెం కొండయ్య, రఫీ, బాల చెన్నయ్య, జమీర్, సమద్, మస్తాన్, ముజ్జు భాయ్, పూసల వెంకట రమణయ్య, దిలీప్, అనీల్, మాధవ్, వల్లెపు వెంకటేశ్వర్లు, నందవరం ప్రసాద్, దాస్, షరీఫ్, సమీవుల్లా,దీపక్, బంక వెంకటేశ్వర్లు, బోలా సుబ్బయ్య, ఈదల ముసలయ్య మరియు పట్టణ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయం వెనుక వైపు గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు మంగళవారం కన్నులపండుగగా ముగిశాయి. తొలిరోజు, రెండవరోజు శ్రీ మలయప్పస్వామివారు తన ఉభయదేవేరులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరిరోజున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పతో బాటుగా శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు, శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది.మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు.అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను టీటీడీ రద్దు చేసింది.

## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

**తిరుపతి :** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.15 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు.
ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే.

## నదుల అనుసంధానంతో తెలంగాణకు అన్యాయం

**– గోదావరి జలాలు తరలిస్తే ఉత్తర తెలంగాణ పరిస్థితి ఏంటి**

**– కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్**



**హైదరాబాద్:** నదుల అనుసంధానానికి కేంద్రం కసరత్తు చేస్తోందని కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నదుల అనుసంధానంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, సమ్మక్క-సారక్క సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులకు అనుమతి తరువాతే అనుసంధానంపై ఆలోచన చేయాలని, తెలంగాణకు వచ్చే జలాలను కొల్లగొట్టేలా కేంద్రం, రాష్ట్రం చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. గోదావరి జలాలు తరలిస్తే ఉత్తర తెలంగాణ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎవరూ పట్టించుకోరనే ఎంవోయు ఇచ్చారని మండిపడ్డారు.

# ఎంపీ బరిలో బర్రెలక్క

**– బర్రెలక్క నామినేషన్ దాఖలు**



**నగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన బర్రెలక్క అలియాస్ కర్నె శిరీష ముందు చెప్పినట్టుగానే లోక్ సభ ఎన్నికల బరిలో కూడా నిలుస్తోంది. ఈ మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసింది. ఎలాంటి హడావుడి లేకుండా కేవలం తన భర్త, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి బర్రెలక్క నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగిన బర్రెలక్క రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతతో పాటు మాజీ జేడీ లక్ష్మీనారాయణ, వివాదాస్పద డైరెక్టర్ ఆర్జీవీ లాంటి ప్రముఖులు కూడా మద్దతు తెలిపారంటే బర్రెలక్క చూపించిన ప్రభావం అంతా ఇంతా కాదు. అయితే ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలకు ఏమాత్రం తగ్గకుండా దూసుకెళ్లిన బర్రెలక్కకు కేవలం 5,598 ఓట్లు మాత్రమే పోలవటంతో నాలుగో స్థానానికి పరిమితమైంది. అయితే అసెంబ్లీలో ఓడిపోయినా సరే నిరుద్యోగుల తరపున తన పోరాటం ఆపనంటూ బర్రెలక్క ముందే ప్రకటించింది. తాను ఏ పార్టీలో చేరనని లోక్ సభ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రకటించింది. అప్పుడు చెప్పినట్టుగానే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. కాగా నాగర్ కర్నూల్ ఎంపీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. గతంలో బర్రెలక్కకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సపోర్ట్ చేశారు బీఎస్పీలోకి కూడా ఆహ్వానించినట్టు సమాచారం. అలాంటిది ఇప్పుడు అదే ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ మీదే ప్రత్యర్థిగా బర్రెలక్క పోటీకి దిగుతుండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే ఇటీవలే తన స్నేహితుడు, సమీప బంధువు వెంకటేశ్‌తో బర్రెలక్క ఘనంగా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.

# పిరికిపందల్లా పారిపోయారు

## – పార్టీ మారిన నేతలపై మండిపడ్డ కేటీఆర్

**– రాజేంద్రనగర్ లో కేటీఆర్ రోడ్ షో**

**– కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు**

**– బీజేపీకి 200 సీట్లు కూడా రావని జోస్యం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారని మండిపడ్డారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. రోడ్ షో నిర్వహించారు. ప్రసంగంలో కాసాని జ్ఞానేశ్వర్‌పై ప్రశంసలు కురిపించారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలన్నారు కేటీఆర్. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్–1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్–2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు.అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్–1 నడిచింది పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్–2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అవుతుందని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ మారతారని ప్రచారం జరిగిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు.

# నా కూతురు ఉసురు మోదీకి తగులుతుంది

**– కవిత అరెస్టుపై కేసీఆర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ కావడంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరోసారి స్పందించారు. ఓ ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం అనేది బోగస్ అని అసలు అది స్కామే కాదని మోదీ చేసిన సృష్టి అంటూ కేసీఆర్ చెప్పుకొచ్చారు. అది ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఓ పాలసీ అని.. అన్ని రాష్ట్రాలకు ఇలాంటి పాలసీలు ఉంటాయని అందులో స్కాం ఏముంటుందని చెప్పుకొచ్చారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఓ పిటిషన్ వేపించి ఈ కేసును ఈడీ, సీబీఐకి అప్పగించిందంటూ కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఇందులో ఢిల్లీ సీఎంను, డిప్యూటీ సీఎంను మోదీ ప్రభుత్వం అరెస్ట్ చేపించిందని ఓ ఆడపిల్ల అని కూడా చూడకుండా నిర్దోషి అయిన కవితను అన్యాయంగా అరెస్టు చేశారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. మొదట సాక్షిగా కవితను విచారించి ఆ తర్వాత సోదాలు చేసి అరెస్ట్ చేశారన్నారు. రెండున్నరేళ్లుగా ఈ కేసు నడుస్తోందని అయినా ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా దొరకలేదని చెప్పుకొచ్చారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఓ పార్టీ ఎమ్మెల్సీకి బెయిల్ ఇవ్వకపోవటం ఏంటని కేసీఆర్ ప్రశ్నించారు. తన కూతురు కచ్చితంగా కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే దీనంతటికీ కారణం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో భాగంగా బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసేందుకు తామ ప్రభుత్వంలో పోలీసులను పంపించామని అప్పటి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ తనపై కక్ష పెంచుకున్నారని అందుకే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను అరెస్ట్ చేసి జైలుకు పంపించారంటూ కేసీఆర్ కీలక ఆరోపణలు చేశారు.

## జగనన్న ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

**– పరవాడ మండల,గ్రామ ప్రజలకి వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు చుక్క రాము నాయుడు పిలుపు**

**పరవాడ** రాష్ట్రములో వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలు చేసిన నవరత్నాలు పథకాలుతో పరవాడ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి నవరత్నాలు పథకాలు వర్తించి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి లబ్ధిపొంది ఉన్నారని మండలంలో పార్టీలతో సంబంధం లేకుండా నిస్వార్థముగా గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజా సోలభ్యం కోసం ప్రతి గ్రామంలో గ్రామ వాలంటీరిలను నియమించి పై నుంచి ఎటు వంటి సిపార్సులు లేకుండా నిజమైన పథకాల అర్హులు గుర్తించి వాళ్ళలలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కిందిని చుక్క రాము నాయుడు ప్రతికా ప్రకటనలో తెలిపారు.మళ్ళీ ఇలాంటి నిజాయితీ గల ప్రభుత్వం కావాలి అంటే వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నం రెడ్డి అదీప్ రాజ్ కి,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకి ప్రజా మద్దతు తెలిపి మళ్ళీ వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త, ప్రజలు, నాయుకులు కృషి చెయ్యాలని మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు,పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు కాలంలో ప్రభుత్వ పథకాలుకు ఇంత మంది లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం నుంచి సంక్షేమ ఫలాలు పొందడం అనేది తన రాజకీయ అనుభవంలో ఇదే మొదట సారిగా చూస్తున్నాని అన్నారు.పరవాడ గ్రామం వరకే తీసుకొంటే ప్రభుత్వం పథకాలు ద్వారా వైస్సార్ చేయూత కింద 18,750 చొప్పున ఈ 5 ఏళ్లలో 403 మంది లబ్ధిదారులు 2 కోట్ల 91 లక్షలు లబ్ది పొందారు వైస్సార్ సున్నా వడ్డీ కింద గ్రామంలో 117 డ్వాక్రా గ్రూపులకు గాను 5 ఏళ్లలో 67 లక్షలు ఇచ్చారు జగనన్న అమ్మవడి పథకం కింద గవర్నమెంట్ స్కూల్లలో చదువుతున్నా పిల్లల తల్లుల అకౌంట్లో ఈ 5 సంత్సరాల కాలంలో 15000 చొప్పున 698 మంది అర్హులు అయ్యిన వాళ్ళకి 3 కోట్ల 35లక్షలు జమ చేశారు వైస్సార్ వాహన మిత్ర కింద ఆటో ఓనర్స్ కి 10,000 చొప్పున 5 ఏళ్ళ వైస్సార్సీపీ ప్రభుత్వ పరిపాలన కాలంలో 57 మందికి 24 లక్షలు విడుదల చేసింది గ్రామంలో వైస్సార్ రైతు బోరసా పథకం కింద 13,500 చొప్పున ఈ 5 సంత్సరాల కాలంలో 702 మంది అర్హులు అయ్యిన రైతన్నలకి 4 కోట్ల 32 లక్షలు విడుదల చేసారని అలాగే జగనన్న ఇండ్ల పట్టాలు పథకం కింద ఎటువంటి రికమేండ్లు లేకుండానే 239 మందికి ఒకే సారి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి 4 కోట్ల 30 లక్షలు హోసింగ్కి ఖర్చు పెట్టారని పట్టాలు పొందిన ఆ పట్టాలను లబ్ధిదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి మరి ఇచ్చారని గ్రామంలో వైస్సార్ పింఛన్ పథకం కింద 812 మందికి 3000 ప్రతి నెల పింఛన్ పొందితున్నారని వైస్సార్ రైస్ కార్డ్స్ కి 1700 మంది వరకు అర్హులు అయ్యి ఉన్నారు అని ఇలా చెప్పుకొంటె పోతే గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్ధిపొంది ఉన్నారని ఇవే కాకుండా గ్రామంలో గ్రామ సచివాలయలు, ప్రభుత్వ స్కూల్లు,అంగన్వాడీ స్కూల్లు,ప్రభుత్వ హాస్పిటల్లు,రైతు భోరోసా కేంద్రలు ఇలా అన్ని సెక్టర్లో అభివృద్ధి చేసి చూపించిన ఘనతా వైస్సార్సీపీ ప్రభుత్వం సీఎం జగన్మోహనరెడ్డి కి మాత్రమే దక్కింది అని వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు అన్నారు. ప్రభుత్వం పరిపాలన మీద, నాయుకులు మీద ఎవ్వరు ఎన్నీ బురదజల్లే మాటలు మాట్లాడిన గ్రామ స్థాయిలో వైస్సార్సీపీ చాలా బలంగా ఉందని కొంతమంది నాయుకులు ఈ ఐదు సంత్సరాలు అధికారాన్ని అనుభవించి తమ స్వార్ధ రాజకీయాలు కోసం కళ్లబోళ్ళు కబుర్లు చెప్పుతూ పార్టీకి వెన్నుపోటు పొడిచి భయటకి వెళ్ళిపోయిన గ్రామ స్థాయిలో కానీ మండల స్థాయిలో కానీ పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదని ప్రజలు అంతా తమ పార్టీ వైపు ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వంకి ప్రజలే స్టార్ క్యాంపనియర్గా ఉన్నారని వాళ్లే వైస్సార్సీపీకి బలం,బలగం అని వచ్చే ఎన్నికలలో మళ్ళీ రాష్ట్రములో వైస్సార్సీపీ ప్రభుత్వం రావడం అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, పెందుర్తిలో ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్ రాజ్ గెలవడం ఖాయం అని మళ్ళీ రాష్ట్రములో నవరత్నాల పథకాలు అమలు ముందుకు నడుస్తుందని వైకాపా సీనియర్ నాయకుడు పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు ఆశభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి కూలీ అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి ప్రజా సంఘాల డిమాండ్

**– వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి బూడిది గణేష్**



**మంథని( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి ఈరోజు ఉపాధి హామీ పని ప్రదేశంలో వడదెబ్బతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ టెంట్ వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని అనేకమార్లు అధికారులను విన్నవించినా కూడా పని ప్రదేశాల్లో టెంటు, నీటి సౌకర్యం, అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఏర్పాటు చేయకుండా ఉపాధి హామీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించారని అన్నారు. అప్పుడే సంఘటన స్థలానికి చేరుకున్న ఉపాధి హామీ పీడీ గారితో పని ప్రదేశంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వివరించారు. చనిపోయిన అక్కపాక లక్ష్మి కుటుంబానికి 15 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం నుండి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం నుండి వచ్చే సహాయాన్ని వారం రోజుల్లోనే అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరంకల సురేష్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

**ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బ తగిలి మృతి చెందిన అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు...**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి మంగళవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్ళి వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధి కోసం వెళ్లి వడదెబ్బతో మృతి చెందిన లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు

# వైభవంగా రేణుక మాతా అభిషేకం

**108 కలుశాలతో ప్రత్యేక పూజలు**

**మారుమ్రోగిన ఎల్లమ్మ నామస్మరణం**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ తల్లి దీవెనలతో అందరు సుఖ శాంతులతో అభివృద్ధి చెందాలంటూ పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 17 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో 108 కలుషాలతో వేదంపండితులు రాజశేఖర శర్మ, కోలచాల కృష్ణశర్మ ల మంత్రోత్సాహరణల మధ్య ప్రత్యేక పూజలు చేపట్టారు.అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ,ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్, సంజీవ్ రావు ,రామాగౌడ్, పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ ,కిష్టయ్య ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీలు, పాఠశాలలో ఫీజులు దోపిడీ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

**: రాష్ట్ర అధ్యక్షులు టి.ఆర్ చందర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రైవేట్ కాలేజీలు, పాఠశాలలో ఫీజులు దోపిడీ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.ఆర్ చందర్ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి.ఆర్ చందర్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా కాలేజీల్లో ప్రైవేట్ స్కూళ్ల లో ఫీజుల దోపిడీ జరుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజుల ప్రక్రియను అమలు చేయాలని, అదేవిధంగా వేసవి సెలవుల్లో ప్రైవేట్ స్కూలు, కాలేజీల్లో, తరగతులు నిర్వహిస్తున్నారని, వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, కొన్ని పాఠశాలలో కాలేజీలో అడ్మిషన్లు కూడా ప్రారంభించారని, ప్రభుత్వం నియమ నిబంధనలు పాటించని కాలేజీలు, స్కూల్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కిరణ్ కుమార్, రాపోలు రమేష్, డాక్టర్ సాయి చతన్, డాక్టర్ వేముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అవినీతి పాలనకు నిదర్శనం ఒడేదు బ్రిడ్జి నిర్మాణం

**– కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**

**– ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**– ఓడేడు గ్రామ మాజీ సర్పంచ్ సిరికొండ బక్కా రావు**








**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామాలను కలుపుతూ 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో మంజూరు చేసి మళ్లీ రెండో దఫాగా 11 కోట్లు కూడా మంజూరు చేసి ఎంత గొప్పగా ఆర్భాటంగా పనులు ప్రారంభించిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరోజు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఈ బ్రిడ్జిని 24 నెలల్లో పనులు పూర్తి చేసి ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష నెరవేస్తానని ఎంతో గొప్పలు చెప్పినాడు కానీ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి స్థానిక నాయకత్వ%శీ% ప్రస్తుత జెడ్పి చైర్మన్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అందరి టిఆర్ఎస్ నాయకులు కమిషన్ల తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నాడని చూడకుండా నాణ్యత లోపించినా కూడా ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే ఈరోజు ఈ బ్రిడ్జి ఈ పరిస్థితి దాపురించింది అలాగే ఈ పెద్దపల్లి జిల్లాలో గోపాల్పూర్ ఓడేడు అడవి శ్రీరాంపూర్ ఖమ్మం పెల్లి గ్రామాల్లో చేపట్టిన చెక్ డ్యాములు నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల వరద కొట్టకపోవడం జరిగింది ప్రతి పనిలో అప్పుడున్న టిఆర్ఎస్ నాయకత్వం కమిషన్ల కోసం ఆశించి పనులు నాణ్యత లేకున్నా కళ్ళు మూసుకొని కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఈమధ్యనే బి ఆర్ఎస్ వాళ్లు మళ్లీ ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు ఇంత అవినీతి పాలనకు పాల్పడ్డ ఈ టీఆర్ఎస్ నాయకత్వానికి ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది దీనిపై పూర్తి విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై కమిషన్ తీసుకున్న నాయకులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కాంగ్రెస్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదగిరిరావు ముత్తారం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ , ము త్తారం మాజీ సర్పంచ్ రఫీ,రజిత, ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఊరురా ఘనంగా అంజన్న జయంతి వేడుకలు

**– శ్రీ రాముడు ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా సత్కరించిన అపూర్వమైన రోజు చైత్ర పౌర్ణమి**

**మంథని (ప్రశ్న న్యూస్)** ఊరురా వాడవాడల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లేని ఊరు అంటూ ఉండదు. అన్ని దేవాలయాల్లోనూ శ్రీ ఆంజనేయ స్వామిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణంలోని అన్ని వీధుల్లోనూ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు అంజనం దర్శించుకున్నారు. అనాధిగా పురాతనమైన తమ్మి చెరువు కట్ట, పెంజేరుకట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ, అలాగే బోయినపేట గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో భక్తుడు పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం అన్ని దేవాలయాలను అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవం అంటారు. పరాశర సంహితను అనుసరించి హనుమంతుడు అవతరించింది వైశాఖ బహుళ దశమి నాడు అని పరాశర మహర్షి చెప్పారు. శ్రీ రాముడు సీతామాతతో కలిసి అయోధ్యను చేరుకున్నాక, లంకలో రావణునిపై విజయానికి కారణం హనుమయేనని రాముడు ప్రకటించి, చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవంగా నిర్ణయించారు. అదేగాక ఇంకో కథనం కూడా ఉంది. చైత్రపూర్ణిమ నాడు ఆంజనేయస్వామి అసురసంహారం చేయడం మూలంగా దీన్ని ఘనంగా, హనుమాన్ విజయోత్సవంగా జరుపుతారు. ఈ చైత్ర పూర్ణిమ నుంచి వైశాఖ బహుళ దశమి వరకు 40 రోజుల పాటు హనుమాన్ మండల దీక్షను భక్తులు చేపడతారు. కఠిన బ్రహ్మచర్యం మొదలైన నియమాలు పెట్టుకుని, నిత్యం ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తారు. అంత కఠిన నియమాలు పాటించకున్నా, మనం కూడా నిష్ఠగా ఈ మండలం రోజులు నిష్ఠగా ఒక్కసారి లేదా 5 సార్లు చాలీసా పారాయణ చేసుకోవాలి. కలియుగంలో ప్రతి మానవునికి ఇది అత్యవసరం. ఎందుకంటే హిందూ సమాజంలో జాడ్యం, బద్ధకం, నిర్లిప్తత, తమస్సు మొదలైన గుణాలు పెరిగిపోతున్నాయి.

అవన్నీ వదలాలంటే, తప్పకుండా ఆంజనేయ స్వామి వారిని వేడుకోవాలి. అప్పుడే హిందువుల్లో చైతన్యం ఉట్టిపడుతుంది, జడత్వం నశిస్తుంది. కనుక సనాతన ధర్మ పునర్ వైభవం, భారతదేశ సంరక్షణ, ప్రపంచ శాంతి అనేవి సంకల్పాలుగా చేసుకుని, మనం కూడా ఈ 40 రోజుల పాటు ఇంట్లోనే హనుమాన్ చాలీసా పారాయణ చేసుకోవడం ఎంతో శ్రేయష్కరం. మన కోసం చేసిన పూజ కంటే, పదిమంది మేలు కోరి చేసేది మరింత ఫలితం ఇవ్వడమే కాదు మనకు శీఘ్ర ఫలాన్ని, రక్షణను, కామ్యసిద్ధిని, కార్యసిద్ధిని లభింప చేస్తుంది. అందరం భక్తితో " జై శ్రీరామ్ జై హనుమాన్ " అని వ్రాసి స్వామి వారి అనుగ్రహం పొందాలి. ఎంత ఆర్తితో స్మరిస్తే అంత త్వరగా అనుగ్రహిస్తాడు ఆ భగవంతుడు.



# సియస్టీలో బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత నామినేషన్ దాఖలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్, కంటోన్మెంట్ ఉపఎన్నిక నేపథ్యంలో భారాస అభ్యర్థి నివేదిత కంటోన్మెంట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి కంటోన్మెంట్ ఆర్వోకు తన నామినేషన్ పత్రాలను నివేదిత అందజేశారు. అంతకుముందు కాకా గూడా లోని భారాస కార్యాలయంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి నివాళులు అర్పించిన అభ్యర్థి నివేదిత నామినేషన్ కు బయలుదేరారం. ఎలాంటి హంగు ఆర్భాటలు లేకుండా నామినేషన్ కార్యక్రమాన్ని సాదాసీదాగా ముఖ్య నాయకులతో కలిసి ముగించారు.నామినేషన్ వేసేందుకు వెళ్లిన వారిలో అభ్యర్థి నివేదిత తల్లి గీత కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ కష్టకాలంలో కెసిఆర్ తమ వెంట నిలిచారని, ప్రజల మద్దతుతోనే తాను ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా భారాసాకు మంచి స్పందన లభిస్తుందని ఖచ్చితంగా ఉప ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగి ఒకసారి ఓటమి చవి చూశారు. సాయన్న మరణానంతరం ఆయన కుమార్తె దివంగత లాస్య నందితకు భారాస టికెట్ కేటాయించి బరిలో నిలపగా ఆమె గత అసెంబ్లీ ఎన్నికలలో 17 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆమె గెలిచ్చి మూడు నెలలు కూడా గడవకముందే ఆమె రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ఆమె మరణంతో కంటోన్మెంట్ అసెంబ్లీలో ఉప ఎన్నిక అనివార్యం కాగా మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ సాయన్న కుటుంబానికి మద్దతుగా నిలిచి లాస్య నందిత సోదరి నివేదితకు టికెట్ కేటాయించి ఆమెను బరిలో నిలిపారు. టికెట్ తనకు కేటాయించినప్పటి నుండి నివేదిత అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ పాదయాత్రలు చేస్తూ కంటోన్మెంట్ ప్రజలకు నేనున్నా అంటూ భరోసా ఇస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. కంటోన్మెంట్ ప్రజల ప్రేమానురాగాలు, తన తండ్రి సాయన్న కంటోన్మెంట్ ప్రజానీకానికి చేసిన సేవనే తన విజయానికి బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు మరో రెండున్నర వారాల సమయం ఉండడంతో ఇప్పటికే ప్రచారంలో దూసుకు వెళ్తూ రానున్న రోజులలో మరింత వేగంగా ప్రచారాన్ని నిర్వహించి ప్రజల మన్ననలు పొందుతూ గెలుపుకు మార్గం సుగమం చేసుకుంటానని ఆమె అన్నారు. బారాస గెలవాల్సిన ఆవశ్యకత ఏంటో ప్రజలకు తెలియచెప్పేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తానని అన్నారు. భారాస అధిష్టానం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై నమ్మకాన్ని ఉంచి టికెట్ కేటాయించిన నేపథ్యంలో ఆయన నమ్మకాన్ని నిలబెడుతూ మంచి మెజారిటీతో కంటోన్మెంట్ సీటును గెలిచి కానుకగా ఇస్తానని నివేదిత అన్నారు. తన గెలుపులో స్థానిక నేతల సహకారం ,ప్రజల అండదండలు ఎంతగానో ఉంటాయని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ పశుసంవర్ధక శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఉపఎన్నిక ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, మాజీ బోర్డు సభ్యులను నళిని కిరణ్, అనిత ప్రభాకర్, పాండు యాదవ్,లోక్ నాథ్ , పింజర్ల మురళి, సాయి, భాస్కర్ ముదిరాజ్, కిరణ్, పలస సంతోష్, గంగు భాయ్, గోపి, రాజా సింగ్, కేబి శంకర్, పెద్దల నరసింహ , మహంకాళి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బిజేపీలో చేరికలు

**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని కౌసల్య కాలనీ అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు కొల్లి వెంకట రెడ్డి, గౌరవ సలహాదారు కే. నారాయణ మూర్తిలు ఎన్ఎంసీ 1వ డివిజన్ కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, కుత్బుల్లాపూర్ కన్వీనర్ మల్లారెడ్డిల సమక్షంలో బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యావంతులు, ఐటీ ఉద్యోగులు, సేవా తత్పరులు కాలనీ సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తులు పార్టీలోకి రావడం, ప్రజలకు బిజెపి పట్ల అదేవిధంగా నవభారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోడీ పట్ల అచెంచల విశ్వాసానికి నిదర్శనం అన్నారు. కాలనీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, ప్రసాద్ రాజు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ.

### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు కర్రుకాల్చి వాత పెట్టాలి. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చి అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి. ఆ హామీలను ఒక్కటి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు హరీష్‌రావు ప్రతిపాదనలను ఆమోదిస్తూ పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఏఎంసీ మార్కెట్ యార్డులో రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మంథని నియోజకవర్గ ఇంఛార్జి ఓరుగంటి వెంకటరమణారావుతో కలిసి పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. సందర్భంగా రైతులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చిందని మరి ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రూ. రూ. 500 బోనస్, రూ. 15వేల రైతు బంధు, రైతు రుణమాఫీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, మళ్లీ జనవరి 6వ తేదీన ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో నెల రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని అంటే ఫిబ్రవరి 6వ తేదీ వరకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కనీసం రైతు రుణమాఫీ ప్రక్రియను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టక పోవడం బాధకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్, సాగు, నీరు తాగునీటి సమస్యలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లు ఉంచుకొని కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దీని వల్ల పెద్దపల్లి జిల్లాలోనే వేల ఎకరాల్లో రైతులు వరి పంటను నష్ట పోతే కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ మంత్రి రాష్ట్రంలో కేవలం 3వేల ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందనడం బాధకరమన్నారు. రైతులకు నష్ట పరిహారం ఎగ్గోట్టేందుకు ఇలా తప్పుడు లెక్కలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలోనే 3వేల ఎకరాల వరకు నష్ట పోయిన ఆశ్చర్యం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కానీ ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దేశంలో ఇప్పటి వరకు దేవుళ్లపై ఓట్లు పెట్టి హామీలను అమలు చేస్తానని చెప్పిన సీఎంలు లేరని ఆ ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి మాట చెప్పారు అంటే అది జీవోగా, చట్టంగా, శాసనంగా ఉంటుందని.. కానీ తెలంగాణలో మాత్రం రేవంత్‌రెడ్డి మాటకు విలువ లేకుండా పోయిందన్నారు. అందుకే యాదగిరిగుట్టకు వెళ్లి దేవుడి మీద ప్రమాణం చేసి చెప్తున్నా హామీలను అమలు చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాడని, ఇది నిజంగా ధౌర్భగ్యమని, ఇలాంటి స్థాయికి సీఎం దిగజారడం ప్రజాస్వామ్యానికే అవమానమన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రైతు బాగు పడితే..దేశం బాగు పడుతుందని భావించి రైతులకు కరెంట్ ఇచ్చి, నీళ్లు ఇచ్చి, పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చేలా, ప్రజలకు సేవ చేసేలా కరు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాలని ఆయన కోరారు.

## వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారులు తెలిపారు. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు పునః ప్రారంభం జూన్ 11 వ తేదీన ప్రారంభమవుతాయని ప్రైవేట్ పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులు వేసవి సెలవులు కూడా ఇవ్వకుండా తొమ్మిది 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ ల పేరు మీద వేసవి సెలవుల్లో కూడా పాఠశాలలు నిర్వహిస్తారని, వేసవి సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, ఇంతటి వారైనా సరే చర్యలు తీసుకోక తప్పదని, విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## జిల్లాలో పని చేస్తున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### - హోమ్ గార్డ్స్ కి రానున్న వర్షాకాలం దృష్ట్యా రెయిన్ కోట్స్ అందజేత



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఉన్న హోం గర్డ్స్ సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా వెసుకోవడానికి రెయిన్ కోట్స్ అందజేసిన ఎస్పీ అఖిల్ మహాజన్. ఎస్పీ ప్రత్యేక చొరవతో హోమ్ గార్డ్స్ సిబ్బందికి మునుపెన్నడు లేనివిధంగా స్వెట్టర్స్,యూనిఫామ్, షూ, రాయితితో కూడిన హెల్త్ కార్డ్స్ తో పాటుగా ట్రాఫిక్ డ్యూటీ లు నిర్వహించే సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్, వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని, రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో ఉన్న హోం గర్డ్స్ సిబ్బంది కి రెయిన్ కోట్స్ అందజేయడం జరిగింది. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండు విధులు నిర్వహించాలని,అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న హోం గార్డ్స్ అన్ని రకాల వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తూన్న జిల్లా ఎస్పీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన సిబ్బంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, హోమ్ గార్డ్ ఆర్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్,హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్డర్ నిర్లక్ష్యం- బాలుడి ప్రాణానికి ముప్పు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అపార్ట్మెంట్ నిర్మాణ సంస్థ యాజమాని నిర్లక్ష్యం ఓ బాలుడి ప్రాణహానికి దారి తీసింది. షేక్‌పేటలోని అపర్ణ వన్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న తాతమ్మలను కలిసేందుకు వెళ్లిన ఐదేళ్ల వయస్సున్న యుదవ్ చక్రవర్తి అనే బాలుడు వెళ్లాడు. అపార్ట్‌మెంట్ సెల్లార్ పార్కింగ్ స్థలంలో నీటి సంపును మూత లేకుండా వదిలివేయడంతో యుదవ్ చక్రవర్తి అందులో పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాధితుని బంధువులు గచ్చీబౌలిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడని బాధితుని తండ్రి సిద్దార్థ చక్రవర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వంశీరామ్ బిల్డర్స్ యాజమాన్యం నిర్లక్ష్యంగా నీటి సంపును ఏర్పాటు చేసి బాలుడికి ప్రాణాపాయం కలిగించినందుకు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడి తండ్రి కోరాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత

### - స్వీప్ ఆద్వర్యంలో సఖీ కేంద్రంలో అవగాహన సదస్సు




**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యతని స్వీప్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. స్వీప్ ఆద్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్లలోని సఖీ కేంద్రంలో 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పై దివ్యా%శీ%గులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు ఓటరు హెల్ప్ లైన్, సాక్షం యాప్, పోలింగ్ కేంద్రాల్లో దివ్యా%శీ%గులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హోం ఓటింగ్ సదుపాయం పై వివరించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, పలువురు దివ్యా%శీ%గులు తదితరులు పాల్గొన్నారు.

## వయుపుత్రుని జయంతి ని ఘనంగా నిర్వహించిన దమ్మన్నపేట గ్రామ ప్రజలు, భక్తులు



**దర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల దమ్మన్న పేట్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ధర్పల్లి మండల్ దమ్మన్న పేట్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.దమ్మన్నపెట్ గ్రామ ప్రజలు మహిళలు మంగళ హారతుల తో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను తమ శక్తి కొలది సహాయం చేస్తూ ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం అన్న సత్రం నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమము ప్రతీ ఏటా నిర్వహిస్తూన్నమని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీఫెల్ కాలనీలో ఘనంగా జరిగిన హనుమజ్జయంతి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఫెల్ కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా, సీఫెల్ కాలనీ



రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఫెల్ కాలనీలో పలు కార్యక్రమాలు జరిగాయి. కాలనీ పార్కు నుంచి హనుమాన్ శోభా యాత్ర ప్రారంభమై కాలనీ వీధులగుండా సాగి, కాలనీ శ్రీ సిద్ధి వినాయక ఆలయం వద్ద ముగిసింది. ఈ యాత్రలో కాలనీ వాసులు ముఖ్యంగా పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో హనుమాన్ చాలీసా పఠిస్తూ పాల్గొన్నారు. శోభా యాత్ర సిద్ధి వినాయక ఆలయం చేరుకున్న అనంతరం, కాలనీ వాసురాలైన కె. జ్యోతి ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగిన అనంతరం భక్తులకి పలు రకాల ప్రసాద వితరణ జరిగింది.


## వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలి

### : అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. వడగాలులతో ఇబ్బందులపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఎఫ్ఓ శివ ప్రసాద్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సెస్ ఎండీ సూర్య చంద్ర, ఆర్అండ్ బీ డీఈ శ్యామ్ సుందర్, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో శిశువు మృతదేహం కలకలం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని నంది నగర్లో మురుగునీరు పనులు నిర్వహిస్తున్న సమయంలో శిశువు మృతదేహం బయటపడింది.వాటర్ వర్క్స్ సిబ్బంది అధికారులు మురుగునీటి సమస్య పరిష్కారానికి వచ్చినప్పుడు శిశువు మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. శిశువు మృతదేహాన్ని గమనించిన కార్మికులు అధికారులకు విషయాన్ని తెలియజేయగా వారు బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు.

క్లూస్ టీమ్తో కలిసి ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు పూర్తిగా కుళ్ళిపోయిన దశలో శిశువు మృతదేహం బయటపడింది. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతిని నిర్వహించిన విడిసి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా ధర్పల్లి వి డి సి ఆధ్వర్యంలో ఉదయం హనుమాన్ విగ్రహాన్ని చందూరం తో అలంకరించి యజ్ఞ, హెూమం చేసి వేదమంత్రాలుచే నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఐదు క్వింటాళ్ల బియ్యం తో కూడుకున్న అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర ఉంటుంది భక్తులందరూ చూసి తరించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ అరుగుల రాజేశ్వర్ వైస్ చైర్మన్ అమిద్, అవుసలి రాము, కార్యదర్శి కుప్ప గంగాధర్, లచ్చాల గంగారం, కోమటి దాసు, ఫీసు గంగారెడ్డి, పాము నారాయణ, కుమ్మరి శీను, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్(ప్రశ్న న్యూస్)** శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం అంటూ ఆంజనేయస్వామిని పూజలతో హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో గల హనుమాన్ దేవాలయంలో స్థానికులు పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి సామరస్యం విరజిల్లుతుందని శంకర్ అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో హనుమంతుని గుడి ఉంటుందని ధైర్యానికి ప్రతీక హనుమంతుడని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేక పూజలు, సత్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నిర్వాహకులు లక్కాకుల రమేష్ కుమార్, రఘుమా రెడ్డి, పెంటయ్య, నరసింహ, హరిబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య తదితరులు హాజరయ్యారు

# పదేళ్లలో తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి నిధులు మంజూరు చేసింది బిజెపి పార్టీ

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీనే కోరుకుంటున్నారు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య
- వివిధ పార్టీల నుండి కార్యకర్తల బిజెపిలో చేరిక



**షాద్నగర్(ప్రశ్న న్యూస్)** పదేళ్ల నుండి తెలంగాణ అభివృద్ధికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందని గత పది సంవత్సరాలలోరూ 9.5 లక్షల కోట్ల నిధులు కేటాయించిన మోడీ సర్కార్ కు ప్రజలు మరోసారి ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్యలు కోరారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో షాద్ నగర్ నియోజక వర్గం కొందుర్గు మండల అధ్యక్షులు కొమరబండ శ్రీశైలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య హాజరయ్యారు. వారితో పాటు మచ్చ సుధాకర్, ఈసరి సత్యనారాయణ, బోయ కురుమయ్య, బలవంత్ రెడ్డి, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బోయ శంకర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల మోడీ పాలన లో పేదల కోసం, రైతుల కోసం, అణగారిన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని అన్నారు. అయోధ్యలో రామ మందిరం 370 ఆర్టికల్ రద్దు, చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్, ఇలా ఎన్నో దశబ్దాల భారతీయుల కలలను సాకారం చేసారని అదేవిధంగా త్రిపుల్ తలాక్ రద్దు చేసి మైనారిటీ మహిళలకు మోడీ అండగా నిలిచారని అన్నారు. 2047 నాటికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయిన అమృత కాలంలో అభివృద్ధి చెందిన భారత్ కోసం, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి అనేక విషయాలపై ప్రజల్లోకి వెళ్లాలని, మోడీ పదేళ్ళ సుపరిపాలనను ప్రజల్లో చర్చ చేయాలనీ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ని కోరుకుంటున్నారని 400 స్థానాలతో మోడీ మరోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయమని అందులో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ డీకే అరుణ భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ 9.5 లక్షల కోట్ల నిధులను కేటాయించారని అన్నారు. రాబోయే ఎన్నికలు దేశానికి సబంధించినవని మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు, తెలంగాణను అభివృద్ధి చేసేది లేదని అన్నారు. దేశాభివృద్ధి తెలంగాణ అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .ఇందులో భాగంగా సోమారాంపాడు, అయ్యవారిపల్లి, పాత ఆగిర్యల, కొత్త ఆగిర్యాల కొందుర్గు గ్రామాలకు చెందిన యువకులు భారీగా బీజేపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కండువాతో వారిని పార్టీలోకి స్వాగతించారు.

# ఓటుతో బిజెపికి బుద్ధి చెబుదాం

- కేంద్ర దుర్మార్గ పాలనకు చమర గీతం పాడే సమయం ఆసన్నమైంది
- మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్రెడ్డిని గెలిపించుకుందాం
- ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం ఉమ్మడి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి సంబందించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ లాంచనంగా ప్రారంభించారు. హనుమాన్ జయంతి రోజున ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి సందర్భంగా మా అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, రాముడు అందరివాడు అలాగే ఆయన భక్తుడు వీర హనుమాన్ ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని తెలిపారు. రాముడు ఏ ఒక్కరికో సొంతం కాదని అన్నారు. కొందరు రాముడి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయడం సరికాదని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి జరగాలంటే బిజెపిని పారద్రోలాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి యువ నాయకుడు జితేందర్ రెడ్డి నియోజక వర్గంతో పాటు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# యువత భవిష్యత్తే నా లక్ష్యం

- ప్రతీ నిరుపేద తల్లిదండ్రుల ఆకాంక్ష నెరువేస్తా
- టీడీపీ రాగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- నిరుపేదల స్కిల్ డెవలప్‌మెంట్ కు కృషి చేస్తాం
- వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
- నేను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ఎంపీగా గెలుపు ఖాయం
- మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి ఎన్డీఏ కూటమి అండగా నిలవండి
- ఎన్నికల ప్రచారంలో ప్రజల్ని అభ్యర్థించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- రాజకీయ నాయకులకే నారాయణ ఆదర్శం - కోటంరెడ్డి
- నెల్లూరు నగరం 46వ డివిజన్‌లో మినీ ర్యాలీ
- నారాయణకి ఘన స్వాగతం పలికిన ప్రజలు, తెలుగు తమ్ముళ్లు
- పాల్గొన్న పొంగూరు రమాదేవి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ప్రతీ నిరుపేద యువత భవష్యత్తే నా లక్ష్యమని వారి తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేరుస్తానని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన సతీమణి పొంగూరు రమాదేవి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధలతో కలిసి నెల్లూరు నగరం 46వ డివిజన్ ట్రంకు రోడ్డు, కాపువీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి డివిజన్‌లోని ప్రజలు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రతీ షాపుకెళ్లి 2014 నుంచి 2019 వరకు నెల్లూరులో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మంగళవారం నామినేషన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వేలాది మంది తరలి రావడం నిజంగా సంతోషంగా ఉందని ప్రతీ ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిజేయస్తున్నామన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు..ప్రజలకి సంక్షేమాన్ని అందించిందన్నారు. మా నాన్న నెల్లూరు గడ్డ మీద పుట్టి పెరిగారు కాబట్టే నెల్లూరుకి ఏదో ఒకటి చేయాలన్న మంచి ఉద్దేశంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆయన మంత్రిగా పని చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడి రూ. 5,260 కోట్లు పెద్ద మొత్తం నిధులు తీసుకువచ్చి నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నెక్లెస్ రోడ్డు, నిరుపేదలకి టిడ్కో గృహాలు, ముస్లింల కోసం బారా షహీద్ దర్గా, షాదీ మంజిల్, మహిళల కోసం ప్రత్యేకంగా కాలేజీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలను చేశారన్నారు. దాదాపు వాటిలో కొన్ని 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. పేదలు, నిరుపేదల పిల్లల కోసం నెల్లూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో వీఆర్సీ కళాశాల మిద్దెపైన రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేశానన్నారు. వారందరికి మంచి విద్యను అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్న ఉద్దేశంతోనే ఈ కళాశాల పెట్టించానని తెలిపారు. ఆ కళాశాలలో దాదాపు 300 మందికి హాస్టల్ ఏర్పాటు చేశామన్నారు. వీరందరూ కూడా అద్భుతమైన ఫలితాలు కూడా సాధించారని గుర్తు చేశారు. ఎప్పుడూ ఊహించని విధంగా ఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికయ్యారన్నారు. నారాయణ గ్రూప్స్ నుంచి నేను టీచర్లను ఏర్పాటు చేసి వారికి నెల రూ. ఆరు లక్షలు పే చేశానన్నారు. అదే విధంగా నారాయణ నుంచి బుక్స్, యూనిఫారం ఇచ్చామన్నారు. ఇలా చేయబట్టే దాదాపు 74 మంది విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీలలో చేరారన్నారు. అలాంటి కళాశాలలోని హాస్టల్ ను ఈ ప్రభుత్వం క్లోజ్ చేశారన్నారు. ప్రజలకి ప్రజా అవసరాలు తీర్చడమే నాయకుడి లక్షణమన్నారు. కొన్ని సమస్యల్ని ప్రజలే వచ్చి నాయకుడుకి చెబుతారని కొన్ని సమస్యల్ని ఆ నాయకుడే వెళ్లి తెలుసుకోవాలన్నారు. అందుకనే నెల్లూరు సిటీలోని 94వేల ఇళ్లను డోర్ టూ డోర్ తిరుగుతున్నానని దాదాపు 80వేల ఇళ్లను తిరిగానని మరో 14వేల ఇళ్లు ఉన్నాయని..వాటిని కూడా కంప్లీట్ చేసి ప్రజల అవసరాలు తెలుసుకుంటానని చెప్పారు. అదే విధంగా సర్వేపల్లి కాలువ కట్ట, కసుమ హరిజనవాడ తదితర ప్రాంతాల్లో తిరిగానని వారందరూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి జీవన శైలి మార్చి ఆర్థికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రజా ప్రభుత్వం తెలుగుదేశం అధికారంలోకి రాబోతుందని ప్రజలందరికి సుపరిపాలన అందిస్తామని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారని మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి రాగానే నేను రాష్ట్రం నుంచి వేమిరెడ్డి కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి నెల్లూరుని నెం.1 సిటీగా చేస్తామని హామీ ఇచ్చారు. లికోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూలి... ఈ సారి మేమంతా నారాయణకి ఓటు వేయకపోతే...జీవితంలో చాలా తప్పు చేసిన వాళ్లం అవుతామని ప్రజలే చెబుతుండడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయ నాయకులకు నారాయణ ఓ ఆదర్శమన్నారు. ఎందుకంటే ఒక విలక్షణమైన రాజకీయ నాయకుడన్నారు. నారాయణ సార్ పుణ్యమా అంటూ...పలువురు విద్యార్థులు మంచి స్థాయిలో ఉంటూ నెలకి రూ. 1.50 లక్ష చొప్పున జీతాలు తీసుకుంటున్నారన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు ఆయన బంగారు బాటలు వేశారని కొనియాడారు. ఇలాంటి మంచి వ్యక్తిని...ప్రజలందరూ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు మంత్రిగా పని చేసిన పొంగూరు నారాయణ నెల్లూరు నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అదే విధంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఇలాంటి వారిని గెలిపించుకుంటే...

మన నెల్లూరుని ఓ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతారన్నారు. ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పొంగూరు రమాదేవి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి వారి సమస్యల్ని, వారి బాధల్ని...వారి మనసులో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. మళ్లీ నారాయణ ఎమ్మెల్యేగా ఎప్పుడు వస్తారా అని మేమంతా ఎదురుచూస్తున్నామని ప్రజలే అంటుండడం నిజంగా సంతోషంగా ఉందన్నారు. నెల్లూరులో మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, టిడ్కో ఇల్లు ఇలా ఎన్నో పనులు పెండింగ్‌లో ఉండిపోయాయని మళ్లీ మా సార్ వస్తేనే ఇవన్నీ పూర్తవుతాయని మేమంతా నారాయణ సార్ రాక కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నామన్నారు. మీ అందరికి కోరిక తీరే సమయం చాలా దగ్గరలోనే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరందరూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# లాలాపేట లో ఘనంగా హనుమాన్ జయంతి



తార్నాక (ప్రశ్న న్యూస్) హనుమాన్ జయంతి సందర్భంగా లాలాపేటలో దర్గా సుఖేందర్ రెడ్డి హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ సింగ్, వెంకటేష్, శరన్ గౌడ్, సురేష్ గౌడ్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టపై హనుమాన్ జయంతి ఉత్సవాలు



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) మన పండుగల్లో హనుమాన్ జయంతి ఎంతో ప్రాధాణ్యతను సంతరించుకున్న పర్వదినం. హనుమన్ జయంతి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హారతులు, అభిషేకాలు నిర్వహించారు ఎక్కడ చూసినను హనుమంతుని కథలు, గీతాలతో దివ్య వాతావరణం నెలకొంటుంది. పూజలు, ఉత్సవాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాధ వితరణ కార్యక్రమాలను నిర్వహించారు ఆంజనేయస్వామి ధైర్యానికి ప్రతీక. శక్తిసామర్థ్యాలకు ప్రతిరూపం. సముద్రం దాటి లంక చేరాడు. ఆకాశమార్గంలో పయనించి సీతమ్మవారి జాడ కనిపెట్టాడు. సంజీవనీ పర్వతాన్నే పెకిలించి తీసుకొచ్చిన వీర హనుమాన్ శక్తియుక్తులను కీర్తింస్తు భక్తి శ్రద్దలతో పూజాకధికాలను నిర్వహిస్తారు. హనుమజ్జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్, పాదరస హనుమాన్ తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. దేవాలయాల్లో హనుమాన్ ప్రత్యేక పూజలు జరుపుతారు.

హనుమాన్ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని దేవతలగుట్టపై గల స్వయంభూ హనుమాన్ ఆలయంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా 40 అడుగుల ఎత్తుతో నిర్మించిన హనుమాన్ విగ్రహన్ని బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు చేసి ప్రారంబించారు. అలాగే దేవాలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలలో హనుమాన్ చాలీసా పఠనం, అభిషేకాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సంతోష్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మెన్. సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ధర్మకర్త మందడి శివారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, కళ్ళెం ప్రకాష్ రెడ్డి, కళ్ళెం.భారతి, ఆలయ పూజారి ఇంద్రమని దుబే, మనీష్ దుభే,సంతోష్ రెడ్డి,శేకర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# సమయాన్ని వృధాచేయవద్దు

**కోయిలకొండ (ప్రశ్న న్యూస్)** సమయం ఎంతో విలువైనదని, విద్యార్థులు సెలవులలో సమయాన్ని వృధాచేయక సద్వినియోగం చేసుకోవాలని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.రామోహన్ అన్నారు. నేటితో ఈ విద్యా సంవత్సరం ముగుస్తున్న నేపధ్యంలో ఇటీవల జరిగిన పరీక్షల ఫలితాలను విడుదల చేస్తు రేపటి నుండి సెలవులు రానున్న సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాంమోహన్ మాట్లాడుతు సెలవులలో విద్యార్థులు క్రీడలు వంటి పలు అంశాలపై దృష్టి సారించి ఆయారంగాలలో నైపుణ్యాన్ని సాధించేందుకు సాధన చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి మాట్లాడుతు వేసవికాలం కావడంతో ఎండలు మండుచున్నాయని దీంతో చల్లని ప్రదేశాలలో ఉంటు ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. ఎండసోడ ఎంతో ప్రమాధకరమైనదని ఎండసోడ సోకడంతో శరీంలో నీటిశాతం తగ్గడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఉత్పన్నమయ్యే ప్రమాధం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషన్, మల్లీకార్జున్, వెంకట్రాముడు, మంగమ్మ, సత్యనారాయణ, శశి,చంద్రప్రకాష్ రెడ్డి, జగధీష్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు .సమావేశం అనంతరం బి.రామోహన్ ఆద్వర్యంలో విధ్యార్థులకు చాక్లెట్స్ పంపిణి చేసారు.



# టార్గెట్ ఫిక్స్

ఈటల రాజేందర్ మతం ఎజెండాతో రాజకీయాలు చేసే వాళ్లతో చేతులేలా కలిపారని ప్రశ్నించారు. హుజూరాబాద్‌ను అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు. రేవంత్ మాటలు ఈటలను ఇరకాటంలో పడేశాయని తెలుస్తోంది.

### వ్యూహాత్మకంగా ప్రచారం..

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం వ్యూహాత్మకంగా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కన్నా స్థానిక అంశాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో తనదైన మార్క్ ప్రసంగంతో కేడర్‌లో, ప్రజల్లో ఉత్సాహం నింపుతున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గెలుపు అంత ఈజీ కాదన్న వారు కూడా ఇప్పుడు కాంగ్రెస్ రేసులోకి వచ్చిందని అంటున్నారు.

# ఇండియా కూటమికి ఓటేస్తే మీ సంపద, ఆస్తులు దోచేస్తారు

కోటాను పెంచడం మాత్రమే కాకుండా వీసా నియమాలను కూడా సులభతరం చేశారు. దీంతో చాలా మంది హజ్‌కు వెళ్తున్నారు. వారందరూ తనను ఆశీర్వదిస్తున్నారని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు చేశాయని ప్రధాని మోడీ విమర్శించారు. ముస్లింల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఏమీ చేయలేదని ఆరోపించారు. ట్రిపుల్ తలాక్ వల్ల చాలా మంది ముస్లింల కుమార్తెల జీవితాలు నాశనం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది యువతులు, మహిళలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వ హయాంలో వారందరికీ ఉపయోగపడేలా ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకొచ్చామని మోడీ వివరించారు. ప్రజలంతా మరోసారి బీజేపీని గెలిపించాలని కోరారు.

# నేను మాటిస్తే ఎలా ఉంటుందో నీ మామకు తెలుసు.. సిద్ధమా?

సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'హరీశ్ రావు నాకు సవాల్ విసిరారు. పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తావా? అని అడిగారు. మరి నేను రుణమాఫీ చేస్తే నువ్వు నీ పార్టీని రద్దు చేసుకుంటావా? నా సవాల్‌ను స్వీకరించు. భూమితలకిందులైనా కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉరేసుకొని సచ్చినా నేను రుణమాఫీ చేస్తా.. నా సవాల్‌ను స్వీకరిస్తావా?' అని ప్రతి సవాల్ విసిరారు.

### బ్యాంకు అధికారులకు సూచన

తాము కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొంతమంది బ్యాంకు అధికారులు రైతులను అప్పులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారని తెలిసిందని అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతుల తరఫున మాది జిమ్మేదార్ మీ బ్యాంకుల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందన్నారు.

### కేసీఆర్‌పై విమర్శలు

అధికారంలో ఉన్నప్పుడు వరి వేసుకోమని చెప్పి ఆ తర్వాత వరి వేసుకుంటే ఉరి అన్న కేసీఆర్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓటేద్దామా? అని ప్రశ్నించారు. అలాంటి వారిని నమ్మి ఓటు వేయవద్దని కోరారు. తాను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి కేంద్రాన్ని నిలదీసి నాడు వరి కొనుగోలు చేసేలా చేశామన్నారు.

### బొట్టు పెట్టి ఓటు అడగండి

ఎవరైనా ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారని తాను కొడంగల్ కుటుంబ సభ్యుడిని మీరే నా బలగం కాబట్టి ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 50వేల మెజార్టీ ఇస్తేనే ఢిల్లీలో నేను చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాబోయే ఇరవై రోజులు చాలా కీలకమన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడాలని కోరారు. అమ్మలక్కలు ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి మరీ మనకు ఓటు వేయాలని వారిని కోరాలని చెప్పారు. బొట్టు పెట్టి ఓటు అడగండి పోలింగ్ బూత్‌కు రమ్మనండి అని సూచించారు. అందరి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు.

### పరాయివాడు పరాయివాడేనని కేసీఆర్ నిరూపించాడు

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు గజ్వేల్, సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్నాడని కానీ ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఏమీ చేయలేదని విమర్శించారు. తద్వారా పరాయివాడు పరాయివాడేనని నిరూపించాడన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి పాలమూరు జిల్లాపై సవతి తల్లి ప్రేమ చూపించాడన్నారు. మనం వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశామని పేర్కొన్నారు. ఇప్పుడు పాలమూరు జిల్లా అభివృద్ధి మన చేతుల్లో ఉందన్నారు.

### రూ.26వేల కోట్ల కిస్తీలు కట్టాను

తాను అధికారం చేపట్టే నాటికి ఖజానా దివాలా తీసిందని, జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రూ.300 కోట్ల లోటు బడ్జెట్‌తో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. కేసీఆర్ తాగుబోతు సంసారం అప్పుల సంసారంగా చేస్తే ఆయన చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో తాను రూ.26వేల కోట్ల కిస్తీ కట్టానని వాపోయారు. అయినా ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు ఇస్తున్నామని, పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వెళుతున్నామని తెలిపారు.

# మోదీ ఎన్ని మంగళసూత్రాలు తెంచారు

మాట్లాడుతున్నారు. ప్రధానికి దమ్ముంటే చేసిన అభివృద్ధి చెప్పుకోవాలి. ముస్లింలను కించపరిచే విధంగా మీరు మాట్లాడుతున్నారు. మీకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమయ్యింది. మతాల మధ్య చిచ్చు పెట్టే బీజేపీ తో బాబు, జగన్ కొంగుపట్టుకొని తిరుగుతున్నారు. బీజేపీ ఈ దేశానికి చాలా ప్రమాదం.బాపట్ల ఎమ్మెల్యే పనికొచ్చాడా? ప్రజల అవసరాలు తీర్చారా? మొత్తం ఇసుక మాఫియా అంట కదా? టీడీపీ వాళ్ళు కిటికీలు మాత్రమే దోచారు. వైసీపీ మొత్తం గడపలు దోచేశారు. భూ బకాసురుడు అంట కదా తక్కువకు భూములు గుంజుకొని సర్కార్ దగ్గర ఎక్కువ ధర దోచాడు అంట కదా.

ఇది దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం. ఇలాంటి దొంగ ఎమ్మెల్యేకి మళ్ళీ సీట్ ఇచ్చాడట. మళ్ళీ దోచుకొని తినమని చెప్పడానికి సీట్ ఇచ్చాడా? మొత్తం మీ డబ్బులే.. ఈసారి ఎంత ఇచ్చినా తీసుకోండి. ఆలోచన చేసి ఓటు వేయండి. 10 ఏళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఏమి మిగల్చలేదు. మొత్తం దోచేశారు. కనీసం రాజధాని లేని రాష్ట్రంగా మార్చారు. మన రాజధాని ఏది అని చెప్పలేని పరిస్థితి. ప్రత్యేక హోదా మన హక్కు. హోదా మన రాష్ట్రానికి ఊపిరి. హోదా వచ్చి ఉంటే 10 ఏళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేది. 10 ఏళ్లలో ఒక్క ఎంపీ కూడా హోదా మీద పోరాటం చేయలేదు. బాబుకి, జగన్ కి హోదాపై చిత్తశుద్ధి లేదు. హోదా ఇస్తామని బీజేపీ మోసం చేస్తే కనీసం నిలదీయలేదు. బీజేపీ కొంగు పట్టుకొని తిరుగుతున్నారు. జగన్ పులి కాదు, పిల్లి. బీజేపీతో ప్రేమాయణం చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి పక్కన పెట్టారు. ఇదే బాపట్లలో నల్లమాడ వాగు ప్రతి ఏటా ఉప్పొంగుతుంది. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరుగుతుంది. ఆధునీకరణ చేయాలని వైఎస్ఆర్ అనుకున్నారు. వైఎస్ఆర్ వారసుడిగా జగన్ ఈ కాలువను పట్టించు కోలేదు.

### ఈ ఐదేళ్లు జగన్ గాడిదలు కాశారు - షర్మిల

జగన్ వైఎస్ఆర్ వారసుడు కాదు. ఈ ఐదేళ్లు జగన్ గాడిదలు కాశాడు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. ఉద్యోగాలు అని మోసం చేశారు. 2.25 లక్షల ఉద్యోగాలు అని మోసం చేశారు. మెగా డీఎస్సీ అని దగా డీఎస్సీ వేశాడు.

5 ఏళ్లు కోటలు కట్టుకొని బ్రతికాడు. ప్రజల సమస్యలు విన్న పాపాన పోలేదు. అభివృద్ధి చేసింది లేదు కానీ.. ఇప్పుడు ఎన్నికలకు సిద్ధం అంట. ఎందుకు సిద్ధం సార్ అని అడుగుతున్నా.. మ్యానిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నాడు. మద్యపాన నిషేధం అని ఎందుకు చేయలేదు? సర్కారు కల్తీ మద్యం ఎందుకు అమ్ముతుంది? ప్రజల ప్రాణాలు ఎందుకు తీస్తున్నారు? ఏది అమ్మితే అదే కొనాలి.
ఎంతకూ అమ్మితే అదే కొనాలి. వైఎస్ఆర్ ఆశయాలు నిలబెట్టాలి అంటే రైతును రాజు చేయాలి. ఇళ్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇళ్ళు కట్టాలి. ఉద్యోగాలు ఇవ్వాలి. ఎప్పుడే వైఎస్ఆర్ వారసులు అవుతారు. కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది" అని వైఎస్ షర్మిల అన్నారు.

# ప్రాజెక్టులపై ముఖ్యమంత్రిగా నాది కేవలం వ్యూహామే

ఈ వ్యాఖ్యలు చేశారు.

### మేడిగడ్డను నేనే రిపేరు చేయిస్తా

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ప్రాజెక్టులో రిపేరు చేయాల్సిన మూడు పిల్లర్లను రైతుల సాయంతో తానే మరమ్మతులు చేయిస్తానని కేసీఆర్ అన్నారు. 50 వేల మంది రైతులను తీసుకెళ్లి కాంగ్రెస్ నేతలు అడ్డొస్తే పండబెట్టి తొక్కుకుంటూ పోయి దాన్ని రిపేర్ చేయిస్తామని తాను మొన్ననే చెప్పానని అన్నారు. ప్రభుత్వం మొండికేసి మేడిగడ్డ బ్యారేజీకి రిపేరు చేయించకపోతే తామే ఆ పని చేస్తామని కేసీఆర్ చెప్పారు. మొన్న గంగా నదిపై కడుతుంటే బ్రిడ్జి కూలిపోయిందని అమెరికాలో హూవర్ డ్యామ్ కూడా కూలిపోయిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఇలా మహానదులపై కట్టే ప్రాజెక్టులు భారీగా ఉంటాయి కాబట్టి చాలా సమస్యలు వస్తుంటాయని అన్నారు. వాటిని పరిష్కరించుకొని ముందుకు పోవాలని అన్నారు. అలాంటి క్రమంలోనే మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కూడా రాఫ్ట్ ఫౌండేషన్ కదిలిందని అన్నారు. మూతిలో 32 పళ్లు ఉంటాయి. ఒక్క పన్నుకు ఇబ్బంది వస్తే మిగతా పళ్లను నాశనం చేసుకుంటామా? అని కేసీఆర్ అన్నారు."కాళేశ్వరంలో ప్రాజెక్టులో భాగమైన 150 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు, 200 కిలో మీటర్ల టన్నెళ్లు, భారీ సర్జ్ పూల్స్, 1500 కి.మీ కాలువలు, మిగతా బ్యారేజీలు, పిల్లర్లు, కాలువలపై కట్టిన వంతెనలు, పంపులు అన్నీ బాగానే ఉన్నాయి. ఒక మేడిగడ్డ బ్యారేజీలోనే ఏడో బ్లాక్ లో 11 పిల్లర్లు ఉన్నాయి. దాంట్లో రెండు పిల్లర్లకు ఎక్కువ క్రాక్ లు, మరో పిల్లర్ కు చిన్న క్రాక్ లు ఉన్నాయి. ఆ బ్లాక్ మొత్తానికి సింగిల్ రాఫ్ట్ ఉంటుంది. మొత్తం రాఫ్ట్ తీసేసి కొత్త రాఫ్ట్ కట్టినా రూ.400 కోట్లే అవుతుంది. మీరు ఆ చేయకపోయినా మీ పరువు పోతుంది. కేసీఆర్ ను బద్నాం చేయాలని దాన్ని వదిలేసినా.. ఆ ఒక్క రాఫ్ట్ మాత్రమే పోతుంది. మిగతాది అంతా అలాగే ఉంటుంది. కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తామని ముఖ్యమంత్రి అంటున్నాడు. అది మూర?త్వానికి పరాకాష్ఠ అవుతుంది" అని కేసీఆర్ అన్నారు." ఎన్నికలకు ముందే మేడిగడ్డ పిల్లర్లకు క్రాక్ లు వచ్చాయి. దీనిపై నేను అడిగి తెలుసుకున్నా. అంతకుముందు ఏడాది 28 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. అదే సమయంలో కన్నేపల్లి పంప్ హౌస్ మునిగితే దాన్ని రిపేర్ చేసుకున్నాం. పర్యవేక్షణ కోసం ఈఎన్సీ ఓ అండ్ ఎం పోస్టు క్రియేట్ చేశాను. అక్కడున్న సీఈ కొన్ని సర్దుబాట్లు చేయాల్సి ఉంది. అది చేయకపోవడం వల్ల ఇసుక కుంగి రెండు మూడు పిల్లర్లలో క్రాక్ వచ్చింది". "మేడిగడ్డ బ్యారేజీకి 80 పైచిలుకు గేట్లు ఉంటాయి. గోదావరి వరద వచ్చినప్పుడు అన్ని గేట్లు ఎత్తుతారు. అయినా ఎగువన పంపుల నుంచి నీటిని ఎత్తిపోసుకుంటుంటారు. కేవలం సెప్టెంబరులో వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత మాత్రమే మేడిగడ్డ బ్యారేజీ గేట్లు మూసి ఉంచుతారు. బ్యారేజీ రెండు చివరల చెరో నాలుగు గేట్లు మాత్రమే తెరిచి ఉంచుతారు. నదీ ప్రవాహాన్ని బట్టి ఆ గేట్లుకూడా మూసేస్తారు." అని కేసీఆర్ అన్నారు.

### రేవంత్ రెడ్డికి నాపై ఆ కక్ష ఉంది

ఓటుకు నోటు కేసు తప్ప తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంకేం కక్ష ఉంటుందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. 2015లో ఓటుకు నోటు ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు రేవంత్ కుట్ర చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రూ.50 లక్షలు ఇవ్వజూపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని తెలిపారు. తనపై రేవంత్ రెడ్డికి అదే కక్ష ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానని విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఈసారి గెలిస్తే ఇరవై ఏళ్లు అధికారంలో ఉంటామన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా తొలి ఇంటర్వ్యూను మీకే ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు భ్రమలో పడి మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటేసినట్లు తమ రివ్యూలో తేలిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పదన్నారు. బీఆర్ఎస్ 8 నుంచి 12 సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు. బీజేపీకి సున్నా నుంచి 1 స్థానాలు మాత్రమే వస్తాయన్నారు.కడియం శ్రీహరి పార్టీ మారడంపై కూడా కేసీఆర్ స్పందించారు. కడియం శ్రీహరి తాను చచ్చి బీఆర్ఎస్‌ను బతికించారని వ్యాఖ్యానించారు. ఆయన ఖర్మ బాగాలేక కాంగ్రెస్‌లోకి వెళ్లారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని స్వేచ్ఛ అధికారం పోయాక కడియం శ్రీహరికి గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మహా సముద్రమని పిడికెడు మంది పోతే పోయేదేం లేదన్నారు. తాను రాజకీయ పార్టీతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపానని అందుకే ఇక ఫక్తు రాజకీయాలు చేస్తామని 2014కు ముందే చెప్పామని గుర్తు చేశారు. పార్టీ నుంచి వెళ్లిన వాళ్లలో కొంతమంది తనకు ఫోన్ చేస్తున్నారన్నారు. గ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బయట పలువురు చెబుతుంటే రేవంత్ రెడ్డి ఖండించడం లేదన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలోనే చాలా అనిశ్చితి ఉందన్నారు. కాంగ్రెస్ వాళ్లలో కొంతమంది ఎమ్మెల్యేలు తమ నేతలను సంప్రదిస్తున్నారని తెలిపారు. 20 నుంచి 25 మంది ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నట్లు తమకు చెబుతున్నారన్నారు. మనమంతా కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని వాళ్లే చెబుతున్నారని వ్యాఖ్యానించారు. మా వాళ్లతో ఆ ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. కానీ తాము మాత్రం ఆ విషయంపై ఇంకా చర్చించలేదన్నారు.

# ఉత్తరాంధ్రలో క్లీన్ స్వీప్ ఖాయం

నియోజకవర్గానికి వచ్చానని, కానీ ఈస్థాయి ప్రజాస్పందన ఎప్పుడూ కనిపించలేదని అన్నారు. పాతపట్నం ప్రజలు కొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారని కొనియాడారు. ఈ సభకు విశేషంగా తరలివచ్చిన ప్రజలను, వారిలో కనిపిస్తున్న ఉత్సాహాన్ని చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందన్న నమ్మకం కలుగుతోందని పేర్కొన్నారు. ఫైర్ బ్రాండ్, తండ్రి ఎర్రన్నాయుడికి తగ్గ తనయుడు కింజరాపు రామ్మోహన్ నాయుడును వరుసగా మూడోసారి కూడా పార్లమెంటుకు పంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక సామాన్య వ్యక్తి గోవిందరావుకు ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు. ఎన్నికలకు మరో 19 రోజులే సమయం ఉందని, మన జీవితాలను మార్చుకునే తేదీ మే 13 అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తన కోసం కాదని, లేకపోతే తమ కూటమి పార్టీల కోసం కాదని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అని ఉద్ఘాటించారు."ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలన్న ఉద్దేశంతో పొత్తు పెట్టుకున్నాం. పవన్ కల్యాణ్ ఒక మంచి వ్యక్తి. పవన్ సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా నిజమైన హీరో పవన్ కల్యాణ్. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి పవన్ కల్యాణ్. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ బీజేపీ. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే పార్టీ బీజేపీ. అందుకే ఆ పార్టీతో కూడా పొత్తు పెట్టుకున్నాం. నాడు జగన్ మీ వద్దకు వచ్చి ముద్దులు పెట్టి, బుగ్గలు నిమిరి, తలపై చేయి పెట్టేసరికి మీరంతా కరిగిపోయారు, జగన్ ను భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ, ఇతడికి అహంకారం నెత్తికెక్కింది. శాశ్వతంగా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని అనుకుంటున్నాడు. అధికారంతో విర్రవీగుతున్నాడు. ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజావేదికను కూల్చివేయడంతో పాలన ప్రారంభించాడు. అమరావతిని నాశనం చేశాడు, పోలవరంను ముంచేశాడు. ఇక్కడి వంశధార ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో దోపిడీకి అడ్డు లేకుండా పోయింది. ఇసుకలో దోపిడీ, మద్యంలో దోపిడీ, భూకుంభకోణాలు, ఖనిజ సంపద దోపిడీ చేశారు. రాష్ట్రంలో పేదలు ఎక్కడైనా బాగుపడ్డారా? ప్రజల ఆదాయం పెరిగిందా? ఖర్చులు పెరిగాయా, లేదా? ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి.పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? జగన్ ఏమైనా భూమి ఇచ్చాడా, లేక వాళ్ల నాన్న ఇచ్చాడా? వాళ్ల తాత ఇచ్చాడా? మీ నాన్న ఇచ్చాడు, మీ తాత ఇచ్చాడు, వేసుకుంటే మీ వాళ్ల ఫొటోలు వేసుకోవాలి కానీ జగన్ బొమ్మ ఎందుకు? అంతటితో ఆగలేదు ఈ ఉన్మాది, మీ పొలంలో సర్వే రాళ్లపై కూడా సైకో బొమ్మలు వేసుకున్నాడు. చుక్కల భూముల్లో పెద్ద ఫ్రాడ్ జరిగిందా, లేదా? చుక్కల భూమి అని పేరు పెట్టి, 22-ఏ అని పేర్కొని పెద్ద ఎత్తున భూములు కొట్టేశారు. ఇవాళ నేను గజపతినగరంలో మహిళలతో సమావేశం నిర్వహిస్తే, భూములు సంగతి చెప్పుకుని కొందరు మహిళలు భోరును ఏడ్చారు. భూమి మీ పేరుమీదే ఉంటుంది కానీ సైకోలు మీ భూమిని కొట్టేస్తారు ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుక్కల భూమితో ఎలా భూములు కొట్టేస్తున్నారో అదే తరహాలో రేపు ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వస్తోంది. అందులో పట్టాదారు పాసు పుస్తకం ఉండదు, టెన్-1 లేదు, అడంగల్ లేదు, రికార్డులే ఉండవు మీ రాత జగన్ మోహన్ రెడ్డి రాస్తాడంట. తాడేపల్లి కొంపలో కూర్చుని ఎల్లయ్య భూమి రంగయ్యకు రాసేస్తే మీ పని అయిపోయినట్టే.ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ను ఇంటికి పంపించాలన్న ఒక చైతన్యం ప్రజల్లో రావాలి. ఒక చాన్స్ అన్నాడు ఇప్పుడదే చివరి చాన్స్ అవ్వాలి. రాజకీయాలు నాకేం కొత్త కాదు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు విపక్ష నేతగా ఉన్నాను కానీ ఇవాళ గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ చక్కదిద్దాలన్నదే నా తపన. అందుకు ప్రజల సహకారం కావాలి. రాష్ట్రంలో రైతులందరూ అప్పులపాలయ్యారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు

. మేం అధికారంలోకి రాగానే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం, మళ్లీ పంట బీమా అమలు చేస్తాం. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు కూడా చేయూతనిస్తాం. ప్రతి రైతుకు రూ.20 వేలు సాయం అందిస్తాం. ఆక్వా రంగానికి కూడా ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో విపరీతంగా ధరలు పెరిగిపోయాయి మేం అధికారంలోకి వచ్చాక ధరలను నియంత్రించి ప్రజలను ఆదుకుంటాం. సైకో జగన్ మద్యపాన నిషేధం చేస్తాను అన్నాడా, లేదా? చేశాడా? మందుబాబులు రోజంతా కష్టపడి పనిచేసి, ఆ కష్టాన్ని మర్చిపోయేందుకు సాయంత్రం ఒక పెగ్గు వేసి, మళ్లీ రేపు పనిచేసేందుకు సిద్ధమవుతారు. ఈ సంగతి జలగ జగన్ కు బాగా అర్థమైపోయింది. నేను ఉన్నప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60. ఇప్పుడు రూ.200 చేశాడు జలగ. అది కూడా నాసిరకం మద్యం. అది తాగితే గోవిందా గోవింద! డబ్బుల కోసం కక్కుర్తిపడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు ఏమనాలి ఇతడ్ని?" అంటూ చంద్రబాబు ప్రసంగించారు.

# హంగామా లేకుండా సాగుతున్న బీజేపీ ప్రచారం

మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈనెల 25న కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభకు అమిత్ షా హాజరుకానున్నారు. మెదక్ నుంచి ఆ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు బరిలో ఉన్నారు. ఈ సభ తర్వాత చెవెళ్ల, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌లో భారీగా సభలకు ప్లాన్ చేస్తోంది. అయితే వేరే రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం ఉండడంతో తేదీల ప్రకటన కాస్త ఆలస్యమైందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వారంలో మిగతా సభలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు.ప్రధాని మోదీ ఎన్ని బహిరంగసభల్లో ప్రసంగిస్తారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఆయన ఏపీలో నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారు. కానీ తెలంగాణలో మాత్రం ఇంకా ఖరారు కాలేదు. మోదీ తో మూడు నాలుగు సభలు ఏర్పాటు చేస్తే.. బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినా వారెవరో సామాన్యులకు తెలిసే అవకాశం లేకపోవడంతో ప్రయోజనం ఉండటం లేదు. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ పాలనను నమ్మే పరిస్థితి లేదని ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేయలేకపోయిన కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దండగ అని బీజేపీ ప్రచారం చేస్తోంది.అయితే బీజేపీ అనుబంధ సంఘాలతో క్షేత్ర స్థాయి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉన్న పోలింగ్ బూత్‌లకు 32 వేల బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇంచార్జ్ సహా 21 మందితో బూత్ కమిటీలను నియమించారు. ప్రతీ మూడు పోలింగ్ బూత్‌లను కలిపి శక్తి కేంద్రంగా ఏర్పాటు చేశారు. బూత్ లెవెల్‌లో ప్రతీ ఓటర్‌ను కలిసేలా కమిటీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతీ మూడు కుటుంబాలకు ఒక ఇంచార్జ్‌ను నియమించడంతో పాటు 30 మంది ఓటర్లకు ఒక పన్నా ప్రముఖ్‌కు బాధ్యత అప్పగించారు. ఒక్కో పన్నా ప్రముఖ్ కనీసం 30 మంది ఓటర్లను కలిసి ఓటు వేయించేలా బాధ్యతలు అప్పగించారు. ప్రతీ ఇంటికి మోదీ చేసిన సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని.. మోదీ మేనియా నేపథ్యంలో మోదీ నామస్మరణతో ప్రతీ గడప బీజేపీకి మద్దతు తెలిపేలా ప్రచారం చేస్తున్నారు.

# పిఠాపురం అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ నామినేషన్

నామినేషన్ సందర్భంగా ఎన్నికల అఫిడవిట్ సమర్పించిన పవన్ కళ్యాణ్.. అందులో తన ఆస్తిపాస్తుల గురించి ప్రస్తావించారు. గత ఐదేళ్ల తాలూకూ ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలను పవన్ కళ్యాణ్ ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. మరోవైపు గడిచిన ఐదేళ్లలో పవన్ కళ్యాణ్ ఆస్తులు సుమారు 191 శాతం పెరిగినట్లు అఫిడవిట్ వివరాల ప్రకారం తెలుస్తోంది. తన పేరు, తన కుటుంబసభ్యుల పేరు మీద 163 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 2019 ఎన్నికల సమయంలో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో పవన్ కళ్యాణ్ తనకు 56 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తన భార్య అన్నా పేరు మీదున్న కోటి విలువైన ఆస్తితో పాటు తమకు 46 కోట్ల విలువైన చరాస్థులు ఉన్నట్లు పవన్ కళ్యాణ్ ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. నెల్లూరులో పదో తరగతి పూర్తి చేసినట్లు ఉంది.అలాగే 14 కోట్లు విలువైన కార్లు, బైకులు ఉన్నట్లు వెల్లడించారు. తన వద్ద హార్లే డేవిడ్‌సన్ బైక్, బెంజ్ మేబ్యాచ్, 5.4 కోట్ల విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారు, 2.3 కోట్ల విలువైన టయోటా క్రూయిజెర్ కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. తన కుటుంబానికి జన్వాడ, మంగళగిరి, జూబ్లీహిల్స్‌లో 118 కోట్ల స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. తనపై 8 క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇక ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పవన్ కళ్యాణ్ గత ఐదు ఆర్థిక సంవత్సరాలలో సుమారుగా 114 కోట్ల రూపాయలు ఆర్జించారు. ఐదేళ్లలో పవన్ ఆదాయం రూ.114.76 కోట్లు కాగా.. ఆదాయ పన్నుగా రూ.47.07 కోట్లు చెల్లించారు, జీఎస్టీకి రూ.26. 84 కోట్లు చెల్లించారు. మొత్తంగా 73.92 కోట్లు పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లించినట్లు పవన్ కళ్యాణ్ ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. ఇక అప్పుల సంగతికి వస్తే.. రూ.64,26 కోట్ల అప్పులు ఉన్నట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బ్యాంకుల నుంచి రూ.17.56 కోట్లు.. వ్యక్తుల నుంచి రూ.46 కోట్ల 70 లక్షలు అప్పు తీసుకున్నారు.ఇక గత ఐదేళ్లలో 20 కోట్ల వరకూ విరాళాలు ఇచ్చారు పవన్ కళ్యాణ్. వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం ఈ విరాళాలు ఇచ్చినట్లు అఫిడవిట్లో పేర్కొన్నారు. ఇందులో జనసేన పార్టీకి రూ.17.15 కోట్లు విరాళంగా అందించారు. జనసేన చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాల కోసం ఈ విరాళాలు అందించారు. అలాగే పలు సంస్థలకు మూడు కోట్ల వరకూ విరాళాలు అందజేశారు. కేంద్రీయ సైనిక్ బోర్డుకు రూ. కోటి. పి.ఎం. సిటిజెన్ ఆసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్‌కు కోటి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.50 లక్షలు, శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ రూ.30,11,717, పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు.

# మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం

నేటికి 21వ రోజుకు చేరుకుంది. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లాలో కొనసాగుతోందీ బస్సు యాత్ర.మంగళవారం ఉదయం ఎండాడ ఎంవీవీ సిటీ నుంచి ప్రారంభమైంది. మధురవాడ మీదుగా ఆనందపురానికి చేరుకున్న జగన్. అక్కడ చెన్నాస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా కార్యకర్తలతో జగన్ సమావేశం అయ్యారు. వారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం లోక్‌సభ అభ్యర్థి బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ సహా పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులు దీనికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. తెలుగుదేశం-జనసేన-భారతీయ జనతా పార్టీ కూటమిపై విమర్శలు గుప్పించారు. టీడీపీ- దాని మిత్రపక్షాలు సోషల్ మీడియాలో దిగజారి ప్రవర్తిస్తోన్నాయని అన్నారు. తనపై భౌతికంగా కూడా దాడులు చేయించారని పేర్కొన్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. వైఎస్ఆర్సీపీ గెలుపు విషయంలో దేవుడు ఇంకా ఏదో పెద్ద స్క్రిప్టే రాశాడని జగన్ వ్యాఖ్యానించారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల అండదండలు తనకు తోడుగా ఉన్నాయని పేర్కొన్నారు. టీడీపీ కూటమి కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలు, మోసాలతో యుద్ధం చేస్తోన్నామని జగన్ చెప్పారు. ఈ యుద్ధంలో తాను ఒక్కడిని ఒకవైపు ఉంటే చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఇతర రాజకీయ పార్టీలు మరో వైపు ఉన్నా యని, ఒకే ఒక్కడిగా ఎన్నికల కురుక్షేత్రంలో దిగుతున్నానని జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము విజయానికి దగ్గరగా ఉన్నామనే అక్కసుతోనే దాడి తీవ్రతరం చేశారని అన్నారు. తెనాలిలో గీతాంజలిని దారుణంగా ట్రోల్ చేసి వేధించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ఎంత దిగజారిందో అనడానికి గీతాంజలి ఆత్మహత్య ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రధాన మీడియా లేకపోయినా సోషల్ మీడియా అంతా వైఎస్ఆర్సీపీకి అండగా ఉందని జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ, 25కు 25 లోక్‌సభ సీట్లను గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారాయన. తమ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై దాడులు జరిగితే నేరుగా తనకు తెలిసేలా ఓ యాప్‌ను రూపొందించాలని, ప్రతివారం ఇలాంటి అంశాలు తన దృష్టికి తీసుకురావా లని వైఎస్ జగన్ ఈ సందర్భంగా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సజ్జల భార్గవకు సూచించారు. సోషల్ మీడియా ప్రతినిధులకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలిచిన తరువాత తాను విశాఖపట్నంలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని జగన్ పునరుద్ఘాటించారు. ఇక్కడి నుంచే పరిపాలన సాగిస్తాననీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా వచ్చి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తే- బెంగళూరు, హైదరాబాద్, చెన్నైతో పోటీ పడే స్థాయికి వెళ్తుందని అన్నారు. ఏపీకి డెస్టినేషన్‌గా విశాఖ ఆవిర్భవిస్తుందని చెప్పారు.

# కేజ్రీవాల్, కవిత కస్టడీపై కీలక నిర్ణయం

న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కస్టడీని మే 7 వరకూ పొడిగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. దీంతో మరో 14 రోజుల పాటు వీరిద్దరూ తీహార్ జైల్లోనే గడపాల్సిన పరిస్దితి. అయితే సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ దాఖలు చేసుకున్న పిటిషన్ పై ఈడీ వివరణ కోరింది. దీనిపై ఈడీ వివరణ వచ్చాక సుప్రీంకోర్టు విచారణ జరపనుంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొనేందుకు వీల్లేకుండా పోయింది. తీహార్ జైల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కేజ్రీవాల్ సుప్రీంకోర్టు నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ దూరం కావడంతో ఆ పార్టీ నేతలకు ఇబ్బందిగా మారింది. ఇవాళ ఢిల్లీ కోర్టు రిమాండ్ పొడిగింపుతో ఆయన ఇబ్బందులు మరింత పెరిగాయి.



# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్

మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశు రాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్‌లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. శ్రీకృష్ణుడు అతనికి ఇచ్చిన శాపం ఏంటన్న ఆసక్తి నెలకొంది. పాండవులు, కౌరవులకు గురువైన ద్రోణుని ఏకైక కుమారుడు అశ్వత్థామ. అతడి తల్లి కృపి. ద్రోణుడి తపస్సుకు మెచ్చి, శివుని వరం వల్ల అతడు నుదుటిపై మణితో జన్మిస్తాడు. ఆ మణి ప్రభావం కారణం ఇతర మానవులతో పోలిస్తే, ఆకలి, దప్పుల నుంచి రక్షణ పొందగలడు. అర్జునుడితో సమానంగా ధనుర్విద్యలో నైపుణ్యం సాధిస్తాడు.ద్రోణాచార్యుడు పాండవ సైన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ధర్మరాజు 'అశ్వత్థామ హతః..' అని గట్టిగా చెప్పి.. 'కుంజరః' అని నెమ్మదిగా అంటాడు. తన కుమారుడే మరణించాడనుకుని ద్రోణాచార్యుడు యుద్ధంలో అస్త్ర సన్యాసం చేస్తాడు. ఇదే అదనుగా భావించిన దృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుడిని చంపేస్తాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో కర్ణ దుర్యోధనాదులు, ఇతర కౌరవ సైన్యాన్ని మట్టుబెట్టి మహాభారత యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. తండ్రి మరణం, స్నేహితులైన కౌరవులు నశించడం సహించలేకపోయిన అశ్వత్థామ తీవ్ర కోపంతో తన తండ్రి అనుగ్రహించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని 'అపాండవీయం అవుగాక' అని ప్రయోగిస్తాడు. పోటీగా అర్జునుడు కూడా అదే అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పెద్దల సూచన మేరకు అర్జునుడు తన అస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ ప్రయోగంతో ఉత్తర గర్భం విచ్ఛినమవుతుంది. అశ్వత్థామ కుటిల బుద్ధికి కోపోద్రిక్తుడైన శ్రీకృష్ణుడు అతడి తలపై ఉన్న సహజ మణిని తీసి శపిస్తాడు. 'ఒంటి నుంచి రక్తం కారుతూ దుర్గంధంతో, ఆహారం దొరక్క మండిపోతున్న శరీరంతో ఈ భూమ్మీదే తిరుగు' అని పేర్కొంటాడు. బ్రహ్మశిరోనామకాస్త్ర ప్రయోగం వల్ల ఉత్తర గర్భంలో మరణించిన శిశువును కృష్ణుడు తన యోగమాయతో ప్రాణంపోసి బతికిస్తాడు.

ఆ బిడ్డ పుట్టిన తర్వాత ప్రతి ఒక్కరినీ పరీక్షగా చూస్తుండటంతో అతడికి పరీక్షిత్ అని పేరు పెడతారు. 'కల్కి'లో అమితాబ్ అశ్వత్థామగా కనిపిస్తుండటంతో ఆ పాత్రపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, కమల్‌హాసన్, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రం రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది.

# త్రినాథరావు దర్శకత్వంలో సందీప్ కిషన్




'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్‌కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్‌కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్ట్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ క్లాప్‌నివ్వగా, విజయ్ కనకమేడల కెమెరా స్విఛాన్ చేశారు. అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు. 30వ సినిమాగా రూపొందనున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా నిర్మాత. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, కథనం, మాటలు అందిస్తున్నారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషన్‌లో పలు విజయవంతమైన సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. సందీప్ ఇందులో డిఫరెంట్ కేరక్టర్‌లో కనిపించనున్నారని, అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్ బ్యానర్‌లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# డబుల్ ఇస్మార్ ఆలస్యానికి ఎవరు కారణం ?



'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫ్లాపులు ఉన్నా, అతని కమిట్‌మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్‌తో రామ్‌కి బ్లాక్‌బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్‌లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సై డ్ వర్గాల నుంచీ సమాచారం.అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు. ఎలక్షన్స్ సమయం కావడంతో ఫైనాన్స్ కాస్త కష్టంగా మారింది. అందువల్ల, షూటింగ్ ఆగిందని యూనిట్ సభ్యుల నుంచి సమాచారం.

# 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల



స్నేహితులైన టాలీవుడ్ హీరోలు అల్లరి నరేశ్,నాని 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల వేడుకలో సందడి చేశారు. నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రమిది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేశ్ ఎక్కువగా తన చిత్రాల ఈవెంట్లకు నన్ను రమ్మని అడగడు. ఈ సినిమాకి పిలిచాడంటే అది తన మనసుకు ఎంత దగ్గరైందో అర్థమైంది. ఈ సినిమా టైటిల్‌తోనూ తనకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. నరేశ్‌ని కామెడీ నుంచి కాస్త బ్రేక్ తీసుకోమని ఒకానొక సమయంలో పట్టుబట్టా. తను ప్రతిభావంతుడు. అలాంటివాడు విభిన్న నేపథ్య కథల్లో నటిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే అలా చెప్పా. కానీ, ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ చూశాక 'ఇతడి కామెడీని నేను మిస్ అయ్యానా?' అని అనిపించింది. ఇతర జానర్ చిత్రాల మధ్యలో హాస్య ప్రధాన సినిమాలు ప్లాన్ చేసుకో అని నాని నరేశ్‌కు సూచించారు. అభిమానులు 'జెర్సీ' సీక్వెల్ గురించి అడగ్గా.. 'జెర్సీలో నా పాత్ర పూర్తయింది కదా. జెర్సీ 2 ఎవరితో చేస్తారో చేసుకోండి' అంటూ నవ్వులు పూయించారు. నరేశ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల వారు కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. చాలాకాలం తర్వాత కామెడీ ఫిల్మ్‌తో మీ ముందుకొస్తున్నా. ఈ వేసవిలో మిమ్మల్ని తప్పకుండా నవ్విస్తా అని అన్నారు. 'సుడిగాడు' సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో జై హనుమాన్

తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్‌లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్‌ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్‌లో నటించే నటీనటుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రశాంత్‌వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బ్జడెట్ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్‌ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులోభాగంగానే ఐమ్యాక్స్ 3డీ వెర్షన్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. తాజా ప్రకటనతో సీక్వెల్‌పై మరిన్ని అంచనాలు పెరిగాయి.




# ఢిల్లీ ఫైల్స్ ప్రకటన చేసిన వివేక్ అగ్నిహోత్రి

వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన 'ది కశ్మీర్ ఫైల్స్' ఎంతగా సంచలనం సృష్టించింతో తెలిసిందే! ప్రస్తుతం ఆయన మరో సంచలనానికి తెరదీస్తూ 'ది దిల్లీ ఫైల్స్'ను ప్రకటించారు. దీనిపై ఆయన తాజా అప్‌డేట్ ఇచ్చారు. 'ది దిల్లీ ఫైల్స్' ఈ ఏడాదిలో సెట్స్ మీదకెళ్లనుందని చెప్పారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వస్తుందని వెల్లడించారు. అయితే ఈ చిత్రంలో పెద్దస్టార్స్ ఎవరూ ఉండరని, కంటెంట్ మాత్రం ఈ చిత్రానికి పెద్ద అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంకా వివేక్ మాట్లాడుతూ 'కొన్ని సంవత్సరాల నుంచి నేను ఎవరూ చెప్పలేని కథలను ప్రపంచం కళ్లకు కట్టినట్లు చూపించడం మొదలుపెట్టాను. వాటిలో మొదటిది 'ది తాష్కంట్ ఫైల్స్'.. ఇది విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రెండోది 'ది కశ్మీర్ ÷ల్స్' ఈ సినిమా. అది ఎంతగా సంచలనం సృ?ష్టించిందో తెలిసిందే! అదే రూట్‌లో నా నుంచి వస్తున్న మూడో చిత్రం 'ది దిల్లీ ఫైల్స్. భావోద్వేగం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈచిత్రం కనెక్ట్ అవుతుంది. అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రానికి కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు' అని అన్నారు. ప్రస్తుతం వివేక్ నవల ఆధారంగా తెరకెక్కుతున్న 'పర్వ'తో బిజీగా ఉన్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహాభారతం ఆధారంగా మూడు భాగాలుగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అల్లు అర్జున్‌పై పొన్నప్ప ప్రశంసలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై కన్నడ నటుడు తారక్ పొన్నప్ప ప్రశంసలు కురిపించారు.

'కేజీఎఫ్'తో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'పుష్ప2'లో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు.

బన్నీతో కలిసి నటించిన అనుభవాన్ని ఈ సందర్భంగా షేర్ చేసుకున్నారు.'పుష్ప ది రూల్'లో నాకు అల్లూఅర్జున్ తో యాక్షన్ సన్నివేశాలున్నాయి. గతంలో స్టంట్స్ చేసిన అనుభవం నాకు లేదు.

ఫైట్ సీక్వెన్స్ చేసేటప్పుడు ఆయన ఎన్నో కొత్త విషయాలను చెప్పారు. స్క్రీన్క పై నిపించే విధానంలో పలు సలహాలు ఇచ్చారు. బాడీ పొజిషన్స్ గురించి చెప్పారు. ఆయనకు డ్యాన్స్, స్టంట్స్‌పై ఉన్న అద్భుతమైన పరిజ్ఞానం చూసి ఆశ్చర్యపోయాను.

ఆయన గొప్ప నటుడు' అని కితాబిచ్చారు.

'పుష్ప: ది రైజ్'కి పాన ఇండియా స్థాయి సూపర్‌హిట్ కావడంతో దానికి కొనసాగింపుగా తెరకెక్కుతున్న 'పుష్ప: ది రూల్'పై మరింత దృష్టి పెట్టారు సుకుమార్ టీమ్.

మొదటి భాగాన్ని మించి ఈ చిత్రం ఉండాలని అహర్నిశలు కష్టపడుతున్నారు. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్ కీలక పాత్రధారులు. ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.

# కుప్పకూలిన నిర్మాణంలోని వంతెన

**- పెద్దపల్లి జిల్లా మానేరు నదిపై ఘటన - రాత్రి సమయం కావటంతో తప్పిన పెను ప్రమాదం**
**- నాణ్యత లోపంతోనే కూలిపోయిందా.? - 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు**
**- కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటన**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలో మానేరు నదిపై నిర్మాణిస్తున్న ఓ వంతెన ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయింది. ముత్తారం మండలం ఓడేడు పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో పెనుప్రమాదం తప్పింది. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016 ఆగస్టు నెలలో రూ.49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే మధ్యలో కాంట్రాక్టర్లు మారడం, నిధుల లేమి తదితర కారణాలతో నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పగటివేళ రాకపోకల సమయంలో వంతెన కూలి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. వంతెన నిర్మాణం నాణ్యతపై కూడా విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్క ముక్కలు చెదలు పట్టాయి. దీంతో గట్లర్లు ఒకవైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్యాలెన్స్ తప్పి



కూలినట్లు తెలిసింది. ఈ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా గత వర్షా కాలంలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి బీమ్‌లు సైతం కొట్టుకు పోయాయి. పిల్లర్లు కూడా దెబ్బతిన్నాయి. తాజాగా బ్రిడ్జిపై ఉన్న సిమెంట్ గడ్డర్స్ క్రింద పడడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం నిర్మాణ పనులతో కూలిందా.? లేక మరేదైనా కారణమా తెలియాల్సి ఉంది. అధికారులకు ప్రజాప్రతినిధులకు కాంట్రాక్టుల్లో కమిషన్లపై ఉండే శ్రద్ధ నిర్మాణ పనులపై పెట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కెసిఆర్ మోకాళ్ల యాత్ర చేసినా

# లాభం లేదు

**- నల్లగొండ, భువనగిరిలో కాంగ్రెస్‌దే విజయం**
**- జగదీశ్ రెడ్డి అతిగా మాట్లాడితే ఊరుకునేది లేదు: కోమటిరెడ్డి**



**నల్గొండ (ప్రశ్న న్యూస్):** కేసీఆర్ బస్సు యాత్ర కాదు.... మోకాళ్ళ యాత్ర చేసినా నల్గొండ, భువనగిరిలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఓటమికి మించి పార్లమెంటులో ఓడిపోతున్నారని మంత్రి అన్నారు బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య వార్ ఏపాటితో అందరికీ తెలిసిందే. ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసుకుంటూ దుమ్మెత్తిపోస్తుంటారు. తాజాగా జగదీష్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడుసార్లు మూడు నాలుగు వేలతో గెలిచినాయాన లీడర్ కాదని అన్నారు. మిర్యాలగూడలో మందు అమ్మిన కేసు ఇప్పటికీ ఉందని.. మూడు మర్డర్ కేసులో ఉన్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి జగదీష్ రెడ్డి మరోసారి మాట్లాడితే దెబ్బలు తింటారని హెచ్చరించారు. తన స్థాయికి అలాంటి వ్యక్తి గురించి మాట్లాడడం ఇదే చివరిసారి అంటూ జగదీష్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి సుఖేందర్ రెడ్డి చాలన్నారు. నల్గొండ, భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌గా పనికిరారని విమర్శించారు. నల్గొండ అభ్యర్థి వాళ్ల సొంత ఊర్లో సర్పంచ్‌గా కూడా గెలవలేరన్నారు.

## అధికారులకు మామూళ్లు ఇస్తే

# చర్యలు ఉండవా.?

**- అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చర్యలు ఏవి.?**
**- తూతూ మంత్రంగా నోటీసులు, కూల్చివేతలు మరిచిపోయారు**
**- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు అధికారులదే అవినీతి తీరు**





నాచారం (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుంది. అనుమతులు రెండు అంతస్తులకు తీసుకొని 5 అంతస్తులు అక్రమంగా నిర్మించడంతోపాటు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయడం కాప్రా సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. ప్రభుత్వ స్కూల్ రోడ్ లోని మల్లాపూర్ విలేజిలోకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే అక్రమ నిర్మాణం యదేచ్ఛగా జరుగుతోంది. దీనికి జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి అనుమతి లేకున్నా స్టిల్ట్ 3 నిర్మాణం జరుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై స్థానికుల నుండి పలు ఫిర్యాదులు వస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం రెండు నోటీసులు ఇచ్చి మౌనం వహించడం వెనక భారీ స్థాయిలో మామూళ్లు అందాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండో నోటీసు ఇచ్చి రెండు నెలలు అవుతున్నా కూల్చివేతలు చేయకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాన్ని కాపాడడంలో ఆంతర్యమేమిటి.? దీనిపై అధికారులు దృష్టికి తెచ్చినా చర్యలు తీసుకోకపోవడంలోని అర్థం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం విషయంలో స్థానిక ప్రజాప్రతినిధికి , టౌన్ ప్లానింగ్ విభాగం వారికి భారీ ఎత్తున ముడుపులు ముట్టినందు వల్ల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఓ పక్క కమిషనర్, జోనల్ కమిషనర్ అక్రమ నిర్మాణాలపై సీరియస్ గా ఉంటే కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా ధనార్జనే ధ్యేయంగా అక్రమ నిర్మాణాలను



కొనసాగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన కాప్రా సర్కిల్ ఏసీపీ గిరిరాజ్, జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మమతా బెనర్జీ గుండాలను

# తలకిందులుగా వేలాడదీస్తాం

**- మమతా బెనర్జీపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు**



**రాయ్‌గంజ్ (ప్రశ్న న్యూస్):** కేంద్రమంత్రి అమిత్ షా, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అమిత్ షా, మమతా బెనర్జీ వైఫల్యాలను ఎండగట్టారు. సీఏఏ చట్టం ప్రకారం హిందూ శరణార్థులందరికీ పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. రాయ్‌గంజ్ నుంచి బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న కార్తీక్ పాల్‌కి మద్దతు ఇచ్చేందుకు ఆయన బెంగాల్ వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 019లో రాయ్‌గంజ్ సీటును బీజేపీ గెలుచుకుంది. ఉత్తర బెంగాల్ స్థానం నుంచి తృణమూల్ ఎమ్మెల్యే కృష్ణ కళ్యాణిని పోటీకి దింపింది. రాష్ట్రంలోకి చొరబాట్లను మమతా బెనర్జీ ఆపనలేదని, చొరబాట్లను ఆపే సత్తా మోడీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. గతసారి మీరు 18 సీట్లు ఇస్తే మోడీ రామమందిరాన్ని ఇచ్చారు, ఈసారి మాకు 35 సీట్లు ఇవ్వండి, చొరబాట్లను ఆపుతాం అని అమిత్ షా అన్నారు. ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారిన సందేశ్‌ఖాలీ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సందేశ్‌ఖాలీలో తమ ఓటు బ్యాంకుపై ఎలాంటి ప్రభావం పడకుండా మమతా బెనర్జీ మహిళల్ని హించారని, హైకోర్టు జోక్యంతో ఈ రోజు నిందితులు జైళ్లలో ఉన్నారని అమిత్ షా చెప్పారు. తృణమూల్ నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలతో ఆ ప్రాంతం అట్టుడికింది. మహిళలు నిందితుల్ని శిక్షించాలని పెద్ద ఉద్యమం చేశారు. బంగ్లాదేశ్ చొరబాట్లను మమతా సమర్థిస్తున్నారని, బీజేపీకి ఓటేస్తే టీఎంసీ గుండాలను తలకిందులుగా వేలాడదీస్తామని, సరిదిద్దుతామని అన్నారు. టీఎంసీ అవినీతికి పాల్పడుతోందని, గతంలో గడ్డితో కప్పబడిన ఇళ్లలో ఉండే వారు ప్రస్తుతం నాలుగు అంతస్తుల ఇళ్లు కలిగి ఉన్నారని, కార్లతో తిరుగుతున్నారని, ఇదంతా ప్రజల డబ్బే అని అమిత్ షా అన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం ఎయిమ్స్ ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు బీజేపీ మొదటిదశలో ఓటమిని గ్రహించిందని, అందుకే భయపడుతోందని, అందుకే నిరాధారమైన ప్రకటను ఇస్తున్నారని, కాషాయ శిబిరం ఘోరంగా పరాజయం పాలైందని మమతా బెనర్జీ సోమవారం ఆరోపించారు. సందేశ్‌ఖాలీ తమపై నింద జల్లేందుకు బీజేపీ వాడుకుంటోందని ఆరోపించారు. సీసీఏని పశ్చిమ బెంగాల్లో అనుమతించమని దీదీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఏఏ, ఎన్ఆర్సీని అనుమతించమని, మీరు దరఖాస్తు చేసుకుంటే విదేశీయులుగా మారిపోతారని ఆమె అన్నారు.



## లాలాపేట్, లాలాగూడాలలో

# అన్ని అక్రమ నిర్మాణాలే

**- అక్రమ నిర్మాణాలకు పుష్కలంగా కార్పొరేటర్ల అండదండలు**
**- అక్రమ నిర్మాణాలపై చర్యలు మరిచిన టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- నోటీసులు ఇచ్చి మామూళ్లతో సర్దుకుంటున్న వైనం**
**- తూతూ మంత్రంగా కూల్చివేతలు ఆపై యధావిధిగా నిర్మాణాలు**
**- అధికారులను బోల్తా కొట్టిస్తుంది అక్రమ నిర్మాణ దారులా.? చైన్ మెన్ లా.?**

తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలతో అధికారులకు, కార్పొరేటర్లకు కాసుల పంట పండుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ కు అవినీతి సొమ్ము బాగా అబ్బుతుంది అందుకోసమే అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులను ఎమ్మెల్యే వెనుకెసుకు రావడంతో అధికారులు చర్యలు తీసుకోవడం పూర్తిగా మానేశారని ఇలాంటి పరిస్థితులు సర్కిల్ పరిధిలో సదా మామూలే ఇక సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఈ దుస్థితి గత పది సంవత్సరాల నుండి హ్యాపీగా జరుగుతూనే ఉంది. కార్పొరేటర్లకు అధికారుల అండదండలు ఉండడంతో అక్రమ నిర్మాణాలపై చర్యలకు అధికారులు కూడా వెనుకాడుతున్నారు. కార్పొరేటర్లకు అవినీతి సొమ్ము అదే అక్రమ నిర్మాణాల సొమ్ము అంత ఇంతా కాదు దండుకునేంత వస్తానే ఉంది. సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే కనిపిస్తాయి లాలాగూడ లో చిన్న గల్లీలు పెద్ద భవనాలు ఇక్కడ సదా మామూలే. అడ్డగుట్ట డివిజన్ పరిధిలో లాలాగూడ లోని ఇంటి నెంబర్ 12-1-1168 ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు రెండు, మూడు జరుగుతున్నాయని అదే విధంగా లాలాగూడలో 10 ఫీట్లు కూడా లేని గల్లీలో పక్కింటి నెంబర్ 12-1-1115/ 1/ఏ/1 లో అక్రమ నిర్మాణం జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు నోటీసులు జారీ చేసి లంచాలు తీసుకొని హాయిగా రెస్ట్ తీసుకుంటూ ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలకు అధికారులు వెనుకాడుతున్నారని ఎసిపి రజిత బాధ్యతలు చేపట్టిన మొదట్లో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించారని కానీ ఇప్పుడు మౌనం వహించడంతో ఆమెపై స్థానిక కార్పొరేటర్ల వత్తిడి ఎక్కువ ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. డ్యూటీ చేయకుంటే చేయలేదు అంటారు డ్యూటీ చేస్తేనేమో వద్దు అంటారు ఎందుకంటే సికింద్రాబాద్ నియోజకవర్గం లో అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తుంది ప్రజాప్రతినిధులే కాబట్టి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలో మాత్రం అక్రమ నిర్మాణాలకు కొదవలేదు వందల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. ప్రజల సమస్యను గాలికి వదిలేసిన కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వాటికి పూర్తిగా సహకరిస్తున్న సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No :